స్థిరము 1925 నెం. A 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 40 : : హైదరాబాద్, శనివారం 11-2-1961 : : 4 పేజీలు; 7 నయాపైసలు

ప్రభుత్వ సిబ్బందికి సాలుసరి సెలవు

తప్పకుండా ఇవ్వబడాలని హోంశాఖ ఉత్తర్వు

న్యూఢిల్లీ, ఫిబ్ర 10: ప్రభుత్వోద్యోగులను ఏడాదికొకసారిగానీ లేదా క్రమంతప్పకుండా మరేవిధంగాగానీ సెలవుతీసుకోవలసిందని ప్రోత్సహించబడుతుంది. ప్రభుత్వోద్యోగులు సమరంగా విధులు నిర్వహించడానికి గాను వారు ఒక క్రమంలో సెలవుతీసుకుంటూ, తరువాత నవోత్సాహంతో పనిలోకి రావడం "వాంఛనీయం" అని దేశీయాంగమంత్రిత్వశాఖ ఒక సర్క్యులరులో పేర్కొన్నది. ఒకేసారి దరఖాస్తుదారులకు సెలవు మంజూరుచేయడం వీలులేకపోతే, ఒకరితరువాత ఒకరికి సెలవు ఇచ్చేందుకు వీలుగా దళవారీ క్రమాన్ని తయారుచేయాలని అధికారులను కోరారు.

Closing 9-5-61 | K. C. CHARITIES FUND కళ్ళికోట కాలేజి లాటరీ | Drawing 11-6-61

మొదటి బహుమతి రు. 1,00,000 లు ఇంకను చాలా బహుమతులు కలవు. టిక్కట్టు రు. 1-15, 4 టిక్కట్లు రు. 3-15, 19 టిక్కట్లు రు. 12 లు ఒక్కసారి ఇరవై పుస్తకములకు పైన తీసుకొనే ఏజంట్లకు పుస్తకము రు. 7-50 న. పై. చొప్పున సప్లయిచేయబడును. రిజిష్టర్డు పోస్టుద్వారా టిక్కట్లు కావలసినవారికి రు. 0-50 న.పై. అదనము. V.P. ద్వారా టిక్కట్లు పంపబడవు. టిక్కట్లు కావలసినవారు వెంటనే క్రింది అడ్రసుకు M. O. పంపండి.

Sannidhanam Venkateswarlu,
Kaleswara Rao Road ... Vijayawada—2, A. P.

కటాంగా అధికారుల రహస్య నిర్బంధంనుండి లుముంబా పరారీ

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనం ముగింపు

మొత్తం 14 లక్షలమంది ప్రేక్షకుల సందర్శన

హైదరాబాద్, ఫిబ్రవరి 10

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనం హైదరాబాద్‌లో 21వ సారి నిర్వహించబడి 40 దినాలు గడిచి నేడు విజయవంతంగా ముగిసింది. గత 40 దినాల్లోనూ యీ ప్రదర్శనాన్ని 14 లక్షలమంది ప్రజలుసందర్శించారు. 1938లో కొద్దిపాటి స్టాల్స్‌తో ప్రారంభమైన యీఎగ్జిబిషన్ క్రమేపీ విస్తరించి ఇప్పుడు 32ఎకరాల భూమి నాక్రమించింది.

ఎగ్జిబిషన్ గౌరవకార్యదర్శి శ్రీభగవాన్‌సింగ్ ఘుతరవిభాగాల కన్వీనర్లు కార్యకర్తల సహాయంతో స్టాల్ హోల్డర్లకు, ప్రజలకు ప్రశంసనీయమైన ఏర్పాట్లు కావించగలిగారు.

ఈయేడాది ఎగ్జిబిషన్‌లో ఏర్పడిన అగ్నిప్రమాదాన్ని వెంటనే అదుకొని అదుపులోనికి తెచ్చి సేవచేసినందుకుగాను ఎగ్జిబిషన్ సొసైటీవారు జిల్లా పెట్రన్‌కీ అఫిసర్ డా॥ అహ్మదుద్దీన్‌కు బహుమతి నందజేశారు.

అంగోలా సరిహద్దు సమీపంలో సంఘటన

పట్టుకున్నవారికి 2 లక్షల 80 వేల బహుమతి ప్రకటన

ఎలిజబెత్‌విల్లి, ఫిబ్రవరి 10

కటాంగా అధికారుల నిర్బంధంలో ఉన్న కాంగో మాజీ ప్రధాని పాట్రిస్ లుముంబా అతని మంత్రివర్గ సభ్యులిద్దరు జారిస్ ఎంపోలో జోసెఫ్ ఒకిటోలు గతరాత్రి కావలా సైనికుల్ని దౌర్జన్యముతో పడగొట్టి విడిపించుకొని పారిపోయినట్లు నేడిక్కడ ప్రకటించబడింది.

నిన్ననే అనలు లుముంబా బ్రతికి ఉన్నాడా లేదా అన్న అనుమానము వ్యక్తపరుపబడగా ఆతని విషయమై ఇదమిత్థమైన సమాచారం అధికారికంగా ఏమీ వెల్లడికాలేదు. నేడాతడు తప్పించుకు పారిపోయినట్లు కటాంగా అధికారులు ప్రకటించారు.

వీరు ఒక ఫారంలో నిర్బంధింపబడి ఉన్నారు. సెంట్రీలపైబడి వారిని కట్టివేసి లుముంబా, తన ఇద్దరు అనుచరులతో బయటవేచిఉన్న కారులో పరారీ అయ్యాడట. వారు సెంట్రీలవద్ద ఉన్న రెండు రైఫిళ్ళనుకూడా వెంటతీసుకుపోయారు. పోలీసు ఎస్కార్టు విభాగానికి చెందిన ఒక కారు కనిపించడంలేదు. దాన్నే దొంగతనంగా వీరిపరారికై ఎవరైనా వినియోగించి ఉంటారని అనుమానిస్తున్నారు. ఆ కారులో 100 కిలో మీటర్ల వరకూ ప్రయాణం చేయగలంత ఇంధనతైలం ఉంది.

లుముంబానుఅతనిఅనుయాయుల్ని తిరిగి నిర్బంధించడానికై వారి పరారీ వివరాలు తెలిసేందుకు వి మా నా లు కూడా దర్యాప్తులోనియోగించబడుతున్నాయి.

కటాంగా మంత్రివర్గం అత్యవసర సమావేశం జరిపి లుముంబాను నిర్బంధించడంలో సాయపడేవారికి 6 వేల డాలర్ల బహుమతిని ప్రకటించింది కూడా. (అంటే రు. 2,80000 అన్న మాట) వీరు నిర్బంధింపబడిఉన్న ఫారం పోర్చుగీసు కాలనీ అంగోలా సరిహద్దుకు దాదాపు 80 మైళ్ళ దూరంలో ఉంది.

లుముంబా అనుయాయుల్లో ఎవరినయినా సరే పట్టిచ్చేవారికి రు. 47 వేలు బహుమతికూడా కటాంగాప్రభుత్వం ప్రకటించింది.

మొబుటుదళాలు డిసెంబర్ 1 న లుముంబాను అరెస్టు చేసి లియొపోల్డ్‌విల్లివద్దగల థీస్‌విల్లీలో నిర్బంధించిజనవరి 17 ననే కటాంగాలోనికి మార్చారు.

రాష్ట్రంలో జనాభాలెక్కల సేకరణ 10 వ తేదిన ప్రారంభమైంది. రాజభవనలో సెన్సస్ సూపరింటెండెంట్ శ్రీచంద్రశేఖర్ ఎన్యూమరేట్‌చేసిన మొదటి పౌరుడు గవర్నర్ శ్రీసఖార్; అదృశ్యమిది.

కెనడానుండి పెట్టుబడి సహాయం

1960–61వ సంవత్సరానికి కేటాయింపులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

కెనడా ఇండియాఅధికారులమధ్య జరిగిన చర్చలఫలితంగా 1960–61వ సంవత్సరానికి కెనడా ఇండియాకు మంజూరుచేసిన 2కోట్ల50లక్షలడాలర్ల పెట్టుబడి సహాయాన్ని ఆయా పద్దులకుగాను వేర్వేరుగా కేటాయించడం జరిగింది.

గోధుమల దిగుమతికోసం 70లక్షల డాలర్లు, తయారుగాకావలసినఇనుము కలియని లోహాల దిగుమతికోసం 1కోటి 17 లక్షలడాలర్లు కేటాయించబడింది. నిర్మాణం తుదిదశలో ఉన్న కెనడా ఇండియా రియాక్టరు ప్రాజెక్టును పూర్తిచేయడానికి 6 లక్షల డాలర్లుప్రత్యేకించడమైంది. కొలంబో పథకాలక్రింద కెనడానుంచి ఆర్థిక సహాయంతో మద్రాసురాష్ట్రంలో నిర్మిస్తున్న కుండా హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు తృతీయదశకుగాను85లక్షల డాలర్లు కేటాయించారు. తక్కిన 22లక్షల డాలర్లను ఎలా పంపిణీ చేయాలి అనేవిషయమై చర్చలు సాగుతున్నాయి.

వస్తూరూపంగా కెనడానుంచి సహాయం అందిన సందర్భాలలో, భారత ప్రభుత్వం దేశంలో వాటి అమ్మకం ద్వారా వచ్చినరూపాయలను ఒక నిధిగా ఏర్పాటుచేస్తుంది. ఉభయప్రభుత్వాలు కలిసి ఆమోదించిన ఆర్థికాభివృద్ధి పథకాలకయే స్థానికవ్యయాన్ని ఇదివరలో మోస్తరుగానే యీనిధి నుంచి భరించడం అవుతుంది.

బహుజన ట్రస్టు సహాయార్థం "చింతామణి" నాటకం ఎగ్జిబిషన్ థియేటర్‌లో ఫిబ్రవరి 19 వ తేదీ రాత్రి 10 గంటలకు ప్రదర్శించబడుతుంది. రేలంగి, సూరిబాబు, రాజేశ్వరి మున్నగువారు నటిస్తారు.

కాశీపట్టణ నిర్మాణకాలం

బహుశా క్రీ.పూ. 6వ శతాబ్దిలో జరిగిఉండవచ్చునని త్రవ్వకాలవల్ల వెల్లడి

వారణాసి, ఫిబ్ర 10

విఖ్యాత శైవక్షేత్రంగా వాసికెక్కిన కాశీపట్టణము బహుశా క్రీస్తుపూర్వం 500 సంవత్సరాలకు ముందే నిర్మింపబడి ఉంటుందని నిరూపించగల నిదర్శనాలు కొన్ని ఒక నెలక్రితం కాశీ హిందూవిశ్వవిద్యాలయంవారు ప్రారంభించిన భూగర్భపు త్రవ్వకాల వల్ల బయల్పడ్డాయి.

యూనివర్సిటీ పురాతత్వ విభాగాధిపతి డా॥ కె. నారాయణ్ యీత్రవ్వకాలకు అధివత్యం వహించారు.

క్రీస్తుపూర్వం 500 సంవత్సరాల పూర్వమే నిర్మింపబడిన కాశీపట్టణం 17వ శతాబ్దంవరకూ నిర్వహింపబడి వివిధదశల్లో వివిధరకాల జనుల నివాసానికి ఆకారమైనదన్న విషయం కూడా త్రవ్వకాల్లో బయల్పడిన వస్తువులవల్ల తేలగలదని డా॥ నారాయణ్ విలేఖరులతో అన్నారు. ఈత్రవ్వకాల్లో బయల్పడిన మట్టి వస్తువుల మీద క్రీస్తుపూర్వం 2వ శతాబ్దంనాటి నుండి క్రీ. శ. 8వ శతాబ్దంవరకూ ఉన్నవారి పేర్లున్నాయట. రాగి ఇనుముతో చేయబడినవస్తువుల్లో బల్లెపు మొనలు, మేకులు, చురకత్తులు, కొక్కెములు మొదలైనవి బయటపడ్డాయి.

రెండు సుందరీ విగ్రహాలుకూడా త్రవ్వకాల్లో దొరికాయట. ఇంకా క్రీడా వస్తువులు, వినోదవస్తువులు, టాయిలెట్ సామగ్రి, ఇటుకగోడలు మున్నగునవి కూడా దొరికాయి.

పూర్తివివరాలు దొరకాలంటే ఏడాదివరకే పరిమితంచేయబడే యీ త్రవ్వకాలగడువును విస్తరించాలని డా॥ నారాయణ్ కోరారు.

రాయపూర్ కాంగ్రెస్: మధ్యప్రదేశ్ ప్రభుత్వ ఖర్చు

ప్రభుత్వాతిథులుగాఉన్నవారికై రు. 2988.59 వ్యయం

భోపాల్, ఫిబ్రవరి 10

రాయపూర్‌లో గత ఏడాది కాంగ్రెసు మహాసభలు జరిగినప్పుడు ప్రభుత్వ అతిథులుగా పరిగణించబడిన వ్యక్తులకోసం మధ్యప్రదేశ్ ప్రభుత్వం రు. 2988.59 లు ఖర్చుచేసింది.

నేడ్ విషయాన్ని ముఖ్యమంత్రి డా॥ కట్జూ విధాన సభలో ప్రకటిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మంత్రులు ఉప మంత్రులు, రాష్ట్రాల స్పీకర్లు డిప్యూటీ స్పీకర్లు, పార్లమెంటరీ కార్యదర్శులు రాష్ట్రప్రభుత్వాతిథులుగా పరిగణించబడ్డారని తెలిసారు.

ప్రభుత్వోపాధ్యాయ సంఘం పేరు మార్పు

రాంచంద్రసింగ్ అధ్యక్షులుగా ఎన్నిక

హైదరాబాదు, ఫిబ్ర 10

గత ఆదివారం భువనగిరి మాధ్యమిక బాలికా పాఠశాల ఆవరణలో సమావేశమై ప్రభుత్వోపాధ్యాయ సంఘ రాష్ట్ర కౌన్సిల్ సంఘం పేరును "రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం" (స్టేట్ టీచర్స్ యూనియన్) గా మార్చుచేస్తూ సంఘ నియమావళిని సవరించింది. ఇకముందు సంఘం "రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం. ఆంధ్రప్రదేశ్" అనే పేరుతో వ్యవహరింపబడుతుంది జిల్లా పరిషత్తులు, పంచాయతీ సమితులేర్పడి, పాఠశాలల నిర్వహణ ఈ సంస్థల కప్పజెప్ప బడడమువల్ల ఈ మార్పు అవసరమయినట్లు సంఘం భావించింది. సంఘ నియమావళిలో మరికొన్ని మార్పులు కూడా చేసిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశానికి శ్రీ జి. ముత్తారెడ్డి గారధ్యక్షతవహించారు. తాత్కాలిక ప్రధాన కార్యదర్శి శ్రీ సి. రామయ్యగారు సంఘ కార్యకలాపాల నివేదిక సమర్పించారు.

సాయంత్రం రాష్ట్ర సంఘానికి ఎన్నికలు జరిగినవి. నిజామాబాదు మల్టిపర్పస్ హైస్కూలుఅధ్యాపకులు, సంఘంలో చాలా సీనియర్ కార్యకర్తయైన శ్రీ రాంచందర్ సింగ్‌గారు అధ్యక్షులుగాను, తాత్కాలిక కార్యదర్శి శ్రీ సి.రామయ్య ప్రధానకార్యదర్శిగాను ఏకగ్రీవంగా ఎన్నిక అయినారు. మాజీ అధ్యక్షులు శ్రీ జి. ముత్తారెడ్డి అసోసియేట్ ప్రెసిడెంటుగాను, మాజీ ప్రధానకార్యదర్శి శ్రీ వామన్‌రావు అంజుట్కి, మాజీ ఉపాధ్యక్షులు శ్రీ కె. రామచంద్రారెడ్డిగార్లు ఉపాధ్యక్షులుగాను, శ్రీయుతులు రాంచంద్రం, యన్. సుబ్రహ్మణ్యం; వి. లక్ష్మారెడ్డిగార్లు కార్యదర్శులుగాను, శ్రీ అబ్దుల్ మజీద్ కోశాధికారిగాను ఏకగ్రీవంగా ఎన్నుకోబడిరి. కార్యవర్గానికి ఎన్నుకోబడిన ఇతర సభ్యులు.

శ్రీయుతులు: వి వెంకటరత్నం, డి. రాజన్న, యం. సత్యనారాయణరావు, నరసింహారెడ్డి, బి నాగధరావు, మబ్బీర్ హుస్సేన్‌గారలు అన్నిపరిషత్తు శాఖల అధ్యక్షులు అధికార రీత్యా కేంద్ర కార్యవర్గంలో సభ్యులుగా ఉంటారు.

భువనగిరి సమితిశాఖ ఆహ్వానంపై రాష్ట్ర కౌన్సిల్ సమావేశ మక్కడ జరిగినది. సమావేశానికి తెలంగాణంలోని అన్ని జిల్లాలనుండి ప్రతినిధులు హాజరయినారు.

కేరళలో రోజూ వెయ్యిమంది జననం!

త్రివేంద్రం, ఫిబ్రవరి 10

కేరళలో రోజూ దాదాపు వెయ్యిమంది శిశువులు పుడుతున్నారట. కాగా ఏటా కేరళ జనాభా 8న్నర లక్షలు పెరుగుతున్నదని ఎంప్లాయిమెంటు శాఖ డైరెక్టరువల్ల తెలిసింది. ప్రస్తుతం కేరళలో నిరోద్యోగుల సంఖ్య 100 లక్షలు. మరో పదేళ్ళలో ఈ 10 లక్షల మందికి ఉద్యోగాలు ఇవ్వబడుతాయనుకొన్నప్పటికీ యిదే రేటున జనాభా పెరుగుతూ పోతే అప్పటికి మళ్ళీ నిరుద్యోగులు 86 లక్షల మంది తయారవుతారు!

సిబ్‌సాగర్ ప్రాంతంలో లభించే చమురు అంచనా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

సిబ్‌సాగర్ ప్రాంతంలోముఖ్యంగా రుద్రసాగర్, లాక్వా ప్రాంతాలలో లభించే చమురుకు సంబంధించి పత్రికలలో ప్రకటించబడిన అంచనాలు తప్పుఅని న్యూఢిల్లీలోని చమురు, సహజవాయు సంస్థ యీ వాళ ఒక పత్రికా ప్రకటనలో తెలియజేసింది.

అందులో ఇంకా యీ వివరాలున్నాయి: "ప్రస్తుతం రుద్రసాగర్‌లో ఒక చోట మాత్రమే డ్రిల్లింగు కార్యక్రమం పూర్తయింది. అక్కడ చమురు బాగానే లభించగలదని తేలింది. ఇంకామరికొన్నిచోట్లకూడా డ్రిల్లింగు కార్యక్రమాలు పూర్తయితేనే తప్ప మొత్తంమీదఆప్రాంతంలో ఎంతచమురు లభించగలదో నిర్ణయించ వీలుపడదు అందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

లక్వాప్రాంతం భూభౌతికసర్వే కార్యక్రమాలు పూర్తయ్యాయి. త్వరలోనే డ్రిల్లింగు కార్యక్రమం ప్రారంభించబడుతుంది. అందువల్ల లాక్వాప్రాంతంలో లభించగల చమురుకు సంబంధించిన అంచనాలకు ఆధారంలేదు

నెహ్రూ మాతృభాష "హిందీ-ఉర్దూ"

ఢిల్లీలో జనాభా లెక్కల సేకరణలో వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్ర 10

దేశమంతటా యీ వేళ ఉదయంనుండి 10 లక్షల మంది ఎన్యూమరేటర్లు జనాభాలెక్కల సేకరణకు ప్రారంభించారు.

ఈ జనాభా సేకరణలో దాదాపు 8 కోట్ల కుటుంబాలు లెక్కకు రాగలవు ఆర్థిక విషయాలే కాకుండా ఒక కుటుంబం ఒక యూనిట్‌గా జనాభా సేకరణ జరుగుతుంది. శాస్త్రజ్ఞులు, సాంకేతిక నిపుణుల వివరాలు కూడా తెలుస్తారు, వారికి ప్రత్యేకించి వేరే పత్రాలు నింపాల్సిఉంది.

ఈ ఉదయం రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్, ప్రధాని నెహ్రూ, హోం మంత్రి పంత్, మున్నగువారిని ఎన్యూమరేట్ చేశారు. చీఫ్ సెన్సస్ కమీషనర్ శ్రీ ఎ. కె. మైత్రా సమక్షంలో ఢిల్లీ సెన్సస్ సూపరింటెండెంట్ వారిని ఎన్యూమరేట్ చేశారు.

ప్రధాని నెహ్రూ తన మాతృభాష "హిందీ-ఉర్దూ" అనీ రాష్ట్రపతి డా॥ ప్రసాద్ తన మాతృభాష "హిందీ (భోజపురీ)" అనీ వ్రాయించారు. శ్రీ నెహ్రూ తాము ఎం. ఏ. బారెట్లా ప్యాసయ్యాననిచెప్పి ఉపాధి "భారత ప్రధాన మంత్రిత్వం" అని వ్రాయించారు.

పెద ఉప్పల పంచాయతి కమిటీ ఎన్నికలు

హైదరాబాద్, ఫిబ్రవరి 10

పెద్ద ఉప్పల పంచాయతీ కమిటీ అధ్యక్షులుగా శ్రీ బ.జాదు శంకరయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీ జి. మల్లయ్య నేడు ఎన్నికైనట్లు తెలువబడుతున్నది.

రష్యా పర్యటనకై కెన్నడీకి కృశ్చేవ్ ఆహ్వానం?

లండన్, ఫిబ్రవరి 10

రష్యాప్రధాని నికిటాకృశ్చేవ్ రష్యాపర్యటనకై అమెరికా నూతనాధ్యక్షుడు కెన్నడీని ఆహ్వానించ వచ్చునని బ్రిటిష్ కమ్యూనిస్టుప్రతినిధిఒకరన్నారు.

రష్యాప్రధానికీ, అమెరికా అధ్యక్షునికీ రానున్న మార్చిలో జరిగే సంభాషణలు సజావుగాఉండి సత్ఫలితాలనిచ్చేట్లయితేనే కెన్నడీకి ఆహ్వానం ఉంటుందని ఆయన పరతుకూడా చెప్పాడు.

ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ పువస్సమావేశం మార్చి 7 న ప్రారంభం కానున్నది. దానికిగాను న్యూయార్క్ వెళ్ళినప్పుడు కెన్నడీ–కృశ్చేవ్‌ల చర్చలు సంభవమని భావిస్తున్నారు.

గుజరాత్ గవర్నర్‌కు భ్రాతృవియోగం

హైదరాబాద్, ఫిబ్రవరి 10

గుజరాత్ గవర్నర్ మెహిదీ నవాజ్‌జంగ్ సోదరుడు తురాబలీ ఈ ఉదయం గుండెపోటుతో మరణించారు. ఆయన వయస్సు 75. తురాబలీ బ్రహ్మచారి, నిజాం పోస్టల్ శాఖలో పోస్టుమాస్టర్ జనరల్‌గా ఆయన పనిచేసి ఉన్నారు.

రేపు ఆదివారం 12 వ తేదీ నాడు శ్రీకృష్ణదేవరాయఆంధ్రభాషా నిలయ భవనములో జరుగవలసిన ఉపన్యాస సభ కొన్ని అనివార్య కారణములచే వాయిదా వేయబడినది.

శ్రీ దామోదరరెడ్డికేసు

విచారణకువస్తే కేంద్రంనుండి అధికారిని పిలిపిస్తారట

హైద్రాబాదు, ఫిబ్ర 10

మాజీ ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ సి. దామోదరరెడ్డిపై డిపార్టుమెంటల్ విచారణ జరిగేట్లయితే దాని నిర్వహణకు ఒక అధికారిని పంపాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరగలదని తెలుస్తున్నది.

ప్రభుత్వ నిర్వహణలోఉన్న సింగరేణికాలరీస్ ఆపరేటివ్ డైరెక్టర్ హోదాలో పనిచేస్తుండగా కొన్ని ఆరోపణలు కారణంగా దామోదరరెడ్డి సస్పెన్షన్ ఉంచబడ్డారు. ఆయన ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నారు. ఆంధ్రప్రదేశ్ అవతరణకు పూర్వం నిర్వూర్ పేపరు మిల్లు వాటాలు ఒక ప్రయివేటు పార్టీకి ప్రభుత్వంచే అమ్మబడిన వ్యవహారంలో జరిగిన ఒక్కరోజు లావాదేవీయందు ప్రభుత్వానికి కొన్ని లక్షలు నష్టం వచ్చినట్లు రాష్ట్రార్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి శాసనసభలో ప్రకటించి ఉన్నారు. ఆ లావాదేవీవ్యవహారానికి శ్రీ దామోదరరెడ్డి సంబంధించి ఉన్నారని ఆరోపింప బడింది.

శ్రీ దామోదరరెడ్డి సంజాయిషీ చేరిన తరువాతనే డిపార్టుమెంటల్ విచారణకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. అవసరమని తోస్తే విచారణకు కేంద్రం నుండి 2వ అధికారిని పంపి నిర్వహింప జేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కోరవచ్చునట.

శ్రీ దామోదరరెడ్డి నియమించిన సీనియర్ అధికారులు రాష్ట్రంలో చాల కొద్ది మంది ఉన్నారు కాబట్టి యీ విచారణ రాష్ట్రంలోని అధికారిచేతనే నిర్వహింప జేయడం అసాధ్యమని భావించబడుతున్నది. పైగా రాష్ట్రానికి సంబంధించిన అధికారి విచారణ జరిపితే శ్రీ రెడ్డికి కూడా తృప్తిగా ఉంటుందని వివరించబడింది.

ఆంబులెన్స్‌లుగా హెలికాప్టర్ల వినియోగం

బాన్, ఫిబ్రవరి 10

పాలా పెద్దపెద్ద నగరాలలో జనసమ్మర్దం ఎక్కువగాఉండడంచేతచాలా సమయాలలో, రవాణా యిబ్బందులు కలిగి, ప్రమాదాలకి గురిఅయినవారినీ తీవ్రంగా జబ్బుగావున్నవారినీ త్వరితగతిలో ఆస్పత్రులకి చేర్చడం సాధ్యపడడం లేదు. అట్టివారిని తీసుకువెళ్ళే అంబులెన్స్‌కార్లు, వారికోసం వెళ్ళే డాక్టర్ల కార్లు శ్రీఘ్రంగా, సరాసరిగా వెళ్ళడానికి బదులుగా బ్రేకులు వేసుకుంటూ, మధ్య మధ్య నిలిచిపోతూ వెళ్ళడంవల్ల రోగులకి మరింత ప్రమాదం కల్గిడం మాత్రమేకాక సకాలంలో చికిత్సావకాశాలు లభించడంలేదు.

ఈఇబ్బంది పూర్తిగాకాకపోయినా కొంతవరకూ అత్యవసర పరిస్థితులలో తొలగించడానికి జర్మన్ సైనిక దళానికి చెందిన విమాన రక్షణదళంవారు కృషి చేస్తున్నారు. ఈ దళానికి చెందిన హెలికాప్టర్లు "నెల్లి" నగరవుత్సవరంలో ఉండి, అక్కడనుంచి ఉత్తర రైన్, వెస్టు ఫాలియాప్రాంతంఅంతా ముఖ్యమైన నగరాలపైన ఆస్పత్రుల పైన అత్యవసరంగా దిగడానికి వీల్లేని ప్రాంతాలలోనూ గస్తీతిరుగుతూ ఉంటాయి. ఇవి అవసరమయిన చోట్ల దగ్గ ప్రమాదంగా జబ్బుగావున్నవారిని, గాయాలకి గురి అయినవారిని అతిదగ్గరలో వున్న ఆసుపత్రికి అతిత్వరితకాలములో తీసుకు వెళ్ళడానికి కృషి చేస్తాయి.

ప్రాతిపదికగా ప్రారంభించిన యీ కార్యక్రమం వల్ల, యీ పథకంలాభదాయకం కాగలదని తోస్తే, దీనిని జర్మనీ అంతటా ప్రవేశపెట్టడానికినంకల్పించారు. ఈ హెలికాప్టర్లలోఔషధాలు అవసరమయితే రక్తం ఎక్కించే పరికరాలు కూడా ఏర్పాటు చేసుకుని వైద్యులు రోగుల అవసరార్థం ప్రయాణం చేస్తారు. (-ఇంటా)

నెల్లికుదురు పంచాయతికమిటీ

మానుకోట, ఫిబ్రవరి 10

శ్రీయుతులు ఎన్.చిత్తరంజనరెడ్డి పి. రంగారెడ్డి, నెల్లికుదురు పంచాయతికమిటి అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా పోటీలేకుండాఎన్నికైనారు.(మా.చి)

న్యూయార్కు పత్తి

న్యూయార్కు ఫిబ్రవరి 10	
ప్రారంభం	80
ముగింపు	-2-80

దేశాభివృద్ధికి అణుశక్తియే శరణ్యం

భారత ప్రధాని నెహ్రూ వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

డబ్బు బాగా ఖర్చు అవుతుందన్న భావంతో అణుశక్తి కేంద్రాలు అనవసరమని విమర్శిస్తారుగాని దేశంలో లభించేశక్తి పరిమితమని భావించరని ప్రధాని ప్రకటన.

భవిష్యత్తు గురించి ఆలోచనా వేసుకోడానికి వీలుగా భారతదేశం లాటి ప్రదేశాలలో అణుశక్తి పరికరాలద్వారా అభివృద్ధిని సాధించుకొటకు ప్రయత్నించవలసిన అవసరమేర్పడిందని ప్రధాని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

కేంద్ర రక్షణమంత్రిత్వశాఖ సహాయంతో యిక్కడ యేర్పాటు చేసిన అణుశక్తితో ఆరోగ్యం ఎగ్జిబిషన్‌కు ఆయన ప్రారంభోత్సవం చేస్తూ అణుశక్తి కేంద్రాలను భారత ప్రభుత్వం నెలకొల్పాలని తీసుకొన్న నిర్ణయం అనవసరమని అది చాల ఖర్చుతో కూడుకొన్నదని కొందరు విమర్శిస్తున్నారని వారు, దీనికై ఖర్చు అవుతుందన్న డబ్బు విషయమే నమ్మి ఆలోచిస్తారుగాని భారతదేశం లాంటి దేశాలలో ఉత్పన్నమయ్యే "శక్తి" పరిమితమై వుంటుందని, దాని వల్ల అణుశక్తిని అభివృద్ధి పథకాలకు వినియోగించుకోవలసిన అగత్యమేర్పడిందని వారు తలచటం లేదన్నారు.

వీటి నన్నింటిని వదిలివేసినా భవిష్యత్తును గురించి మరచుచేసే, ఊహలకు యీ కార్యక్రమం ప్రాతినిధ్యం వహిస్తున్నదని ప్రధాని నెహ్రూ యీ వ్యవహారం గతంలో పెనవేసుకొని వున్నదని వెనుక మన జీవితాలను చాల ఒడుదుడుకుల్లో గడివి వుండవచ్చు. అదిప్పుడు సంపూర్తి ఫలితాన్నివ్వలేదు. అదేవిధంగా దేశం తయారై వుండాలని యెవరూ ఆశించటంలేదని శ్రీ నెహ్రూ స్పష్టం చేశారు.

చనిపోయిన ఉద్యోగుల పిల్లలకు స్కాలర్‌షిప్పులు

హైద్రాబాదు, ఫిబ్రవరి 10

ఉద్యోగంచేస్తూ చనిపోయిన ప్రభుత్వోద్యోగుల పిల్లలకు స్కాలర్ షిప్పులిచ్చే సౌకర్యాన్ని ఆంధ్రప్రాంతానికి కూడా విస్తరింపచేస్తూ ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ సౌకర్యం రాష్ట్రేతర ప్రాంతాల్లో చదువుకొంటున్న వారికి కూడ వర్తించడమేకాక పూర్వాంధ్ర రాష్ట్రంలో ఉద్యోగమందుండి చనిపోయిన ఉద్యోగులపిల్లలకు కూడా వర్తిస్తుంది.

తెలంగాణా అభివృద్ధికి జరిగిన కృషి

ఉపముఖ్య మంత్రిచే 14 న శ్వేతపత్రం విడుదల

హైద్రాబాద్, ఫిబ్ర 10

తెలంగాణాలో అమలు జరపబడిన అభివృద్ధి పథకాలన్నింటిని వివరిస్తూ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకట రంగారెడ్డి ఫిబ్రవరి 14వ తేదీ ఉదయం 11 గంటలకు ఒక శ్వేతపత్రాన్ని విడుదల చేస్తారు.

రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రాంతాన్ని నిర్లక్ష్యపరుస్తున్నదని ఇటీవల తెలంగాణ ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ కె. అమృత రెడ్డి ఆరోపణలు చేసిన విషయం పాఠకులకు తెలిసినదే తరువాత ఉపముఖ్యమంత్రి కూడా తెలంగాణాకు కేటాయించిన 22 కోట్లు వినియోగంకాలేదని ప్రస్తావించి ఉన్నారు.

ఈ విషయంలో దురభిప్రాయాలను అక్రమారోపణలను ఖండిస్తూ వివరాలను యీ శ్వేత పత్రం ద్వారా ప్రభుత్వం ప్రకటించ దలిచింది.

శుభముహూర్తములకు, బస్సారిన్, బెంగుళూరు. కంచి, పట్టు వస్త్రములకు
N.N CLOTH MERCHANT ESTD 1914
నీలకంఠం సర్సిముల్లు
ఫిల్లు చేసేత బట్టలకు కేంద్రం.
సుల్తాన్ బజారు, హైద్రాబాద్. ఆం. 4907
రు. 50/- నుండి రు. 500/- వరకు
పెద్ద స్టాకులో బెనారెస్ చీరెలు

పాఠశాలా ప్రసారాల వేళల మార్పు

ఆకాశవాణి విద్యావిషయక సలహా సంఘం సిఫార్సు

హైద్రాబాదు, ఫిబ్ర 10

ఇంకా ఎక్కువ స్కూళ్లలోని బడి పిల్లలు తెలుగులో పాఠశాలా కార్యక్రమాలను వినడానికి వీలుగా యీ రేడియో కార్యక్రమాల వేళలను పూర్వాహ్నం నుంచి మధ్యాహ్నానికి అంటే11-40నుంచి12 10కిమార్చాలని ఆకాశవాణి హైద్రాబాదు, విజయవాడ కేంద్రాల విద్యావిషయక కార్యక్రమ సంయుక్త సంప్రదింపుల సంఘం సిఫార్సు చేసింది. కొన్నిపాఠశాలల్లోని ఉపాధ్యాయులు, విద్యార్థులు యీ కార్యక్రమాలను విడవకుండా వినడానికి ప్రస్తుతపు వేళలు అంత అనుకూలముగా లేవని భావించబడింది.

స్టేషన్ డైరెక్టరు శ్రీ జి.పి. ఎస్. నాయర్ అధ్యక్షతన మొన్న ఇక్కడ ఆకాశవాణి హైద్రాబాదు కేంద్రంలో సమావేశం అయింది. రేడియో పాఠశాలా కార్యక్రమాల పీరియడు మామూలు బడి పీరియడులో ఒకటిగా పరిగణించడం అవసరమని హెడ్ మాస్టర్లకు తిరిగి గట్టిగా నచ్చచెప్పాలనికూడా సంఘం సూచించింది. ఈ పాఠశాలా కార్యక్రమాలను శ్రద్ధగా వినేవారికి ఏదో విధమయిన పరిగణన కూడా లభించేటట్టు చూడాలని సూచించబడింది.

ఇంగ్లీషు పాఠశాలా కార్యక్రమాలలో వాక్ ప్రావీణ్య శిక్షణ కార్యక్రమం గురించి సంప్రదింపుల సంఘం చర్చించి, యీ కార్యక్రమాలు ఉన్నత ప్రమాణానుగుణముగా ఉండేట్టు చూడగలందులకయి వీలైతే ఉచ్చారణ శాస్త్రంలో నిపుణుడయిన వ్యక్తిని ఒకేఒకర్ని లేదా కొద్దిమంది నిపుణుల్ని యిలా కార్యక్రమ నిర్వహణకు నియమించాలని అభిప్రాయపడింది. రాజధానికి వెలుపలి ఊళ్లలోని విద్యార్థులను కూడా యీ కార్యక్రమంలో పాల్గొనేట్టు ప్రోత్సహించాలని సూచించబడింది.

నిరుటి పాఠశాలా కార్యక్రమాలు భాగాభివృద్ధి చెందినందుకు సంప్రదింపుల సంఘం సంతృప్తి వెల్లడించింది. వచ్చే టరముకు సంబంధించిన కార్యక్రమంలో "పాఠశాలల వినోద కార్యక్రమం", అనే దానిని సభ్యులు చాలా ప్రశంసించారు. దీనిక్రింద పాఠశాలా కార్యక్రమాలను వినే ఆయాస్కూళ్ళు రేడియో నాటకాలను వ్రాసి సమర్పిస్తే అందులో ఉత్తమమయినవాటిని ఎన్నికచేసి, పాఠశాలా కార్యక్రమాలలో ప్రసారించడం జరుగుతుంది. విద్యార్థి స్థితులలో అభినివేశాన్ని ప్రోత్సహించి, ప్రతిభావంతులయిన వారిని పైకి తేవడం ఈ కార్యక్రమం లక్ష్యం- ఎన్. సి. సి., ఎ. సి. సి. అభివృద్ధి కార్యకలాపాలలో విద్యార్థుల స్వచ్ఛంద సేవ వంటి ముఖ్యమయిన వివిధ వర్తమాన చర్చనీయాంశాలను పాఠశాలా కార్యక్రమాలలో చేర్చాలని సంఘం సూచించింది. నేటి సమావేశానికి హాజరయిన వారిలో శ్రీ ఎమ్. ఎస్. కోటీశ్వరన్, శ్రీమతి సుబ్రహ్మణ్యేశ్వరి, డాక్టరు పి. రవి వర్మ, శ్రీ ఎన్. వి. నరసింహాచార్యులు, శ్రీ కె. రాఘవరెడ్డి, మీర్జాపర్వాగ్ అలీ, రెండు రేడియో కేంద్రాలలోని విద్యావిషయక కార్యక్రమాల ప్రొడ్యూసర్లు ఉన్నారు.

వేలం అమ్మకము

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ చీఫ్ ఎగ్జిక్యుటివ్ ఆఫీసర్ ఉత్తరువు ప్రకారము ముషీరాబాద్ వర్క్‌షాప్ ఆవరణలో 12-2-1961 ఆదివారం ఉ॥ 9-0 గం॥ విప్పతీయబడిన 30 బస్‌బాడీలు వేలం వేయబడును.

వివరములు గల కరపత్రములు పంచిపెట్టబడుచున్నవి.

జె. మూసా అండ్ సన్స్
ఆక్షనీర్స్
దివాన్‌దేవిడి,
హైద్రాబాద్-(ఆం. ప్ర.)

6 వ సంయుక్త వారము
ఆర్. ఆర్. పిక్చర్స్:
ఇంటికి దీపం ఇల్లాలే
(తెలుగు)
తా॥ ఎన్ టి. రామారావు,
బి సరోజ, జగ్గయ్య,
ఇ వి. సరోజ, రేలంగి, గిరిజ.
సాగర్ అజంతా
హైద్రాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 2-15, 6-00, 9-30.
రామా- వరంగల్
(Trupix) —విజయ విడుదల.

శార్వరి సం॥ మాఘ బ॥ నవమి తా. 11-28 జ్యేష్ఠ ఉ. 6-16 మూల తె. 6-13 వ.వ. 3-35 మొ: 5-3 వర్జ తె. 4-45 మొ: 6-13 వ.వ.
(శాలివాహన శకము: 22-11-1882)
11-2-1961 శనివారము

"ధన ధాన్య పశుసమృద్ధిం
డనఁ బరఁగెడునట్టి వైశ్యుడధ్వరముం జేయనినాఁడు
బ్రాహ్మణా ధ్వర మునకు
నతని సొమ్మ రాజు పుచ్చియిడ దగున్."

— భారతము (శాంతి)

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 35280

1961 ఫిబ్రవరి 11
శనివారము

ఇండియా-భూతాన్ సంబంధాలు

భూతాన్ మహారాజు భారత దేశములో పర్యటన కొరకు విచ్చేసి యున్నారు. రెండు వారాల పాటు వారు భారత దేశములో భారత ప్రభుత్వ అతిథిగా నుండగలరు. ఇండియా-భూతాన్‌ల మధ్య సంబంధాలు మిక్కిలి ప్రాచీనమైనవి, ఉభయదేశాలమధ్యగాఢమైన స్నేహ సంబంధాలు చిరకాలము నుండి వ్యాపించియున్నవి. భవిష్యత్తులో యీ సంబంధాలు మరింత దృఢతరము కావలసిన ఆవశ్యకత గలదు. భూతాన్ మహారాజు భారత దేశ పర్యటన యిందుకు మిక్కిలి ప్రయోజనకారి కాగలదని ఆశించుచున్నాము.

భూతాన్ ఆర్థికముగా అభివృద్ధి చెందిన దేశముకాదు. ఈ దేశము అన్నివిధాల అభివృద్ధి పొందవలెనని భారత దేశము ఆకాంక్షించుచున్నది. కాని భారతదేశము నుండి తగినంత ఆర్థిక సహకారమును పొందుటకు భూతాన్ యిటీవలి వరకు మిక్కిలి వెనుకాడినది. అయినప్పటికిని భారత దేశము భూతాన్ అభివృద్ధిపట్ల శ్రద్ధవహించి, ఆర్థిక సహాయము కొంత గావించినది. పదునైదు కోట్ల రూపాయలను భార ప్రభుత్వము యీ రెండు దేశాలమధ్య ఒక మంచి రోడ్ల వరుసను నిర్మించుట కొరకు వినియోగించినది. తత్ఫలితముగా యీ రెండు దేశాల మధ్య రాకపోకల సౌకర్యాలు అభివృద్ధి చెందగలవు. ఈమధ్య భారత దేశమునుండి తగు సహాయమును పొందుటకు భూతాన్ సిద్ధముగా నున్నట్లు తెలియుచున్నది. భూతాన్ అభివృద్ధిపట్ల భారత ప్రభుత్వము తన కర్తవ్యనిర్వహణను గావించగలదని నిస్సందేహముగా చెప్పవచ్చును.

ఇండియా-భూతాన్ దేశాల మధ్య సంబంధాలను నిర్ణయించు ఒడంబడికలు గలవు. ఈ ఒడంబడికల ప్రకారము విదేశాలతో యే విధమైన సంబంధము భూతాన్ పెట్టుకొన దలచినప్పటికిని, అది భారతదేశము ద్వారానే జరుగవలసియుండును. ఈ ఒడంబడిక యిప్పటివరకు అక్షరాల పాటింపబడినదని చెప్పవచ్చును. ఈమధ్య భూతాన్ ప్రధానమంత్రి గావించిన యొక ప్రకటన ప్రకారము విదేశాలనుండి భారతప్రభుత్వము ద్వారా గాక, ప్రత్యక్షముగా ఆర్థిక సహాయము పొందవలెనని భూతాన్ సంకల్పించుచున్నట్లు తెలియుచున్నది ఈ సంకల్పము మిక్కిలి ప్రమాదకరము. కొన్ని వార్తల ప్రకారము భూతాన్ రాజు ఈ సంకల్పమును హర్షించుట లేదని తెలియుచున్నది. ఇది సంతోషకరమైన సంగతి. ఉభయదేశాలమధ్య ఒడంబడికలు గౌరవింపబడుట మిక్కిలి ఆవశ్యకము. భూతాన్ విదేశాలతో యేవిధమైన సంబంధము పెట్టుకొనదలచినప్పటికిని, అందుకు భారత ప్రభుత్వము యొక్క అంగీకారము పొందవలసియుండును. విదేశాల సహాయ సహకారములు భారత ప్రభుత్వము ద్వారానే జరుగవలసియుండును. భూతాన్ మహారాజు మరియు భూతాన్ ప్రభుత్వము యీ సత్యమును గమనించి, వ్యవహరించగలరని ఆశించుచున్నాము.

కొంతకాలమునుండి ఆసియా రాజకీయాలలో భారతదేశమును యేకాకిగా జేయవలెనని చైనా కొన్ని కుట్రలు పన్నుచున్నది. ఈమధ్య చైనా ఆసియా ఖండములో వివిధదేశాలతో గావించుచున్న సంప్రతింపులు, చేసికొనుచున్న ఒడంబడికలు యీ కుట్రలలోని ముఖ్యభాగమై యున్నవి. భారత దేశమును వెన్నులో పొడుచుట చైనా ఉద్దేశమై యున్నదను సత్యము అందరికీ తెలిసియే యున్నది. ఈ కుట్రలలో నొక భాగముగా యీ మధ్యన చైనా ప్రభుత్వము భూతాన్‌కు నేరుగా ఆర్థిక సహాయము చేయదలిచినట్లు ఒక ప్రతిపాదనను పరోక్షముగా చేసినట్లు తెలియుచున్నది. టిబెట్ మొదలైన ప్రాంతాలలో చైనాగావించిన ఘాతుకచర్యలు భూతాన్‌కు తెలిసియే యున్నవి. అందుచేత భూతాన్ చైనా పన్నుచున్న వలలోపడకుండునట్లుగాజాగ్రత్త వహించవలసి యుండును. తాత్కాలిక ప్రయోజనాల ఆశలు యేమైనప్పటికిని, చైనాతో చెలిమి భూతాన్‌కు అత్యంత ప్రమాదకరము కాగలదను సత్యము భూతాన్ ప్రభుత్వము గమనించవలసి యుండును. భూతాన్‌ను భారతదేశమునుండి వేరుచేయుటయే చైనా ప్రధానోద్దేశమైయున్నది. చైనా కుట్రల అంతర్యమును భూతాన్ ప్రభుత్వముగమనించవలసియుండును

భూతాన్ మహారాజు వాస్తవిక పరిస్థితిని గుర్తించి, స్వతంత్రముగా చైనాతో యేవిధమైన సంబంధాలు పెట్టుకొనుటకు యిష్టపడుటలేదని తెలుసుకొనుటకు సంతసించుచున్నాము. భారతదేశము భూతాన్ సర్వతోముఖాభివృద్ధిని కాంక్షించుచున్నది. అందుకొరకు భారత ప్రభుత్వము సంపూర్ణ సహాయము చేయగలదు. భూతాన్ మహారాజు పర్యటన ఫలితముగా ఉభయ దేశాల స్నేహ సంబంధాలు మరింత దృఢతరము కాగలవని ఆశించుచున్నాము.

అయ్యంకివారి సప్తతి మహోత్సవము

పామర్రు, ఫిబ్ర 10

శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య పంతులుగారికి 70 సంవత్సరములు నిండినవి. గ్రంథాలయోద్యమ మూలపురుషులలో నొకరయిన శ్రీ వెంకటరమణయ్య పంతులుగారు అపారమయిన దేశసేవను చేశారు. వారి సప్తతి మహోత్సవమును ఆంధ్రదేశములో ప్రతి గ్రామమునందును ప్రతిపల్లెయందును ఒరపాలని శ్రీ కోగంటి దుర్గా మల్లికార్జునరావు ప్రకటిస్తున్నారు.

నగరాల్లో రద్దీ: రవాణా సమస్యలకు కొత్త పరిష్కారాలు

పశ్చిమ జర్మనీలో అపూర్వ రవాణా సౌకర్యాల సమూనాల ప్రదర్శనం

బాన్, ఫిబ్రవరి 10

ఈ మధ్యనే పశ్చిమ జర్మనీలో "రైలు రోడ్డు" అను పేరిట జనసమ్మర్దము, రవాణా ఇబ్బందుల సమస్యా పరిష్కారానికి వీలయిన కొన్ని సమూనాల ప్రదర్శనము "ఎస్సెన్" నగరములో ఏర్పాటు చేశారు.

వీధులు ఎలా నిర్మించాలి? నగరాలలో రైలుమార్గాలు ఎలా వేయాలి? అన్న విషయముపై ఎన్నో సమూనాలు ఇందులో చేర్చబడ్డాయి.

ఇప్పటికప్పుడే అమలులో వున్నవీ, త్వరలో అమలులో పెట్టదల్చుకున్నవీ ఎన్నో కొత్తరకాల ఎలక్ట్రిక్-కోచ్‌లు, రైలుపెట్టెలు ఇతర రకాల సమూనాలూకూడా ఉంచబడ్డాయి. రోడ్డు మీద, ఇనప బద్దీలమీదకూడా నడవడానికి వీలయిన ఎలక్ట్రిక్ కోచ్ ఒకటి యీసమూనాల్లో వుంది దీనిని రోడ్డు మీద నడిపేటప్పుడు దాని ఉక్కుచక్రాలస్థానే టైరులున్న చక్రాలు పనిచేస్తాయి. దీనిలో అయిదు వందల మంది ప్రయాణము చేయవచ్చు. ఇది కాక మరో చిత్రమైన సమూనా ప్రదర్శించారు. దీనివల్ల నగరములో జనసమ్మర్దము ఎక్కువగా వున్న ప్రాంతములో "ట్రామ్" బండిగానూ, ఖాళీగా ఉన్న స్థలాలలో రైలుబండివలెనూ పనిచేసే ఏర్పాట్లు చేయవచ్చు. అంటే ఇది నగరములో ఒకచోట రైలుగా పనిచేసి, ఖాళీ ప్రాంతాలలో ఇనప బద్దీలమీద నడిచి తిరిగి వచ్చేటప్పుడు నగరపు యితర ప్రాంతాలలో ట్రాంగా పనిచేస్తుంది. వీటిని రోడ్డు మీద ప్రయాణానికి వీలుగా వుండేలా తయారు చేశారు. ఈపనిలో అనేక జర్మన్ కంపెనీలు, జర్మన్ రవాణా శాఖ కలిసి పనిచేశాయి. బరువు తక్కువగా వుండడము మృతమేకాక ప్రమాదానికి గురికాకుండా దానిని ఆపడానికి వీలయిన నాలుగు రకాల బ్రేకులు, ఒక దానితో ఒకటి సంబంధము లేకుండా పనిచేసే ఏర్పాటు చేశారు అందుచేత యిది నగర మధ్యములోకూడా గంటకి 120 కిలోమీటర్ల చొప్పున ప్రయాణానికి వీలుంటుంది

ఈప్రదర్శనములో మరోచిత్రమైన సమూనా వుంది ఇది ఒంటి బద్దీరైలు. అంటే ఇప్పుడున్నట్టు రైలు నడవడానికి రెండు బద్దీలు అవసరము లేదు. ఎత్తయిన ఒక ఉక్కు స్టేండు మీద ఈ రైలుని ఒకే బద్ది సహాయముతో నడపవచ్చు దీనివల్ల నగరాలలో ఎక్కువ స్థలాక్రమణ లేకుండా రవాణా సౌకర్యాలు కలుగచేయడానికి వీలవుతుంది. దీనిని "అల్ వెగ్-బహిన్" మోనోరైలు అంటారు. ఇది ఎలా పనిచేస్తుందో చూడడం కోసం, పరీక్షించి ప్రయోగ చర్యలు జరపడం కోసము, కోలోన్ నగర ప్రాంతంలో ఒకచోట ఈ రకము రైలు లైను వేశారు. దీనిని పరీక్షిస్తున్న ఇంజినీర్ల అభిప్రాయము ప్రకారం ఇది విజయవంతముగా పనిచేసే సూచనలు కనపడుతున్నాయి. అనతి కాలములోనే ఇది అమలులో పెట్టగలమని వారు ఆశిస్తున్నారు దీనిని ఇటలీలోని ట్యూరిన్ నగరములో ప్రవేశ పెట్టాలని తద్వారా ఆనగరపు రవాణా యిబ్బందులు తొలగించాలనీ, ఇటలీ ప్రభుత్వము నిశ్చయించిందని తెలుస్తోంది. (-ఇన్సాటా)

వందలాది ప్రజలకు ప్రాణదానం

నూతన పద్ధతులు

మాస్కో, ఫిబ్ర 10

మనిషి మరణించిన కొన్ని నిముషాలవరకూ శరీరములోని ప్రక్రియలింకా జరుగుతూనే వుంటాయి. ఈ స్థితికి క్లినికల్ మరణమంటారు. సోవియట్ డాక్టర్లు వందలాది ప్రజలను, క్లినికల్ మరణదశలో చికిత్సద్వారా బతికించారని మాస్కో టెలివిజన్‌లో ఆచార్య వ్లాడిమిర్ నెగోవ్‌స్కీ తెలియజేశారు. ఈప్రసిద్ధసోవియటు వైద్యుడు ద్వితీయ ప్రపంచ యుద్ధంలో చనిపోయిన ఒక మనిషికి మూడున్నర నిముషాలలో చికిత్సచేసి బతికించాడు. అప్పటినుండీ ఆయన యీ విధమైన చికిత్సలో ప్రత్యేకకృషి చేశారు.

మృతదేహాన్ని తిరిగి బతికించడానికి నాలుగు పద్ధతు లున్నాయనీ. వీటిని అన్నిగానీ, వేరువేరుగా గానీ ప్రయోగించాలనీ ఆయన తెలియజేశారు ఈ పద్ధతులేవనగా, (1) రక్తనాళాలలోకి నెత్తురు ఎక్కించడం, (2) సాధ్యమయినంత త్వరగా కృత్రిమంగా శ్వాస కల్పించడం. (3) గుండెనిలబడి పోయినప్పుడు గుండెకు మర్దనచేయడం. (4) గుండె కండరపు తంతుకాలు ప్రమాదకరంగా ముడుచుక పోవడాన్ని అరికట్టడం.

గుండెకొట్టుకోవడం ఆగిపోయాక మొదటి అయిదారు నిముషాలలో (యిదే క్లినికల్ మరణస్థితి) మనిషిని బతికించవచ్చును

చనిపోయిన రెండుగంటల తరువాత బ్రతికించబడిన ఒకకుక్క ఫొటో టెలివిజన్ ప్రేక్షకులకు చూపబడింది. కుక్కయిప్పుడు సుఖంగా వుంది

క్లినికల్ మరణదశను పొడిగించడానికి దేహాన్ని చల్లబరచడ మొక పద్ధతి. చనిపోయాక 55 నిముషాలలో ఒక కుక్కను ఈ విధంగా బతికించిన ప్రయోగాన్ని ఆచార్య నెగోవ్‌స్కీ పేర్కొన్నారు. జీరోకుపైన 12-1 డిగ్రీల సెంటిగ్రేడుకు శరీరాన్ని చల్లబరిస్తే క్లినికల్ మరణదశను యింకా పొడిగించవచ్చునని ఆయనన్నారు.

అకాలమరణం సంభవించినప్పుడు మాత్రమే యీ విధమైన చికిత్ససాధ్యమని ఆయన తెలియజేశారు.

ప్రాణులపునరుజ్జీవన పద్ధతుల గూర్చి ఆచార్య నెగోవ్‌స్కీ రచించిన గ్రంథానికి 1961 కు లెనిన్ బహుమతి యివ్వబడుతుంది.

జనరల్ కె.ఎం.కరియప్ప హైద్రాబాదు రాక

హైద్రాబాదు, ఫిబ్ర 10

భారత సైనిక శాఖాధ్యక్షులు జనరల్ శ్రీ కె. యం. కరియప్ప ఈ నెల 28న హైద్రాబాదు వస్తారు. ఆయన యిక్కడ మాజీ సైనికుల సమ్మేళనంలో ప్రసంగిస్తారు.

ఈ సందర్భంలో ఈనెల 12న కర్నూలుమండిలో మాజీ సైనికులు సమావయి సమ్మేళనానికి చేయవలసిన ఏర్పాట్లనుగూర్చి చర్చలు జరుపుతారు.

పారిశ్రామిక కార్మికులకోసం 95,744 ఇళ్ళు

గడచిన 8 సంవత్సరాలలో సాధించిన ప్రగతి

న్యూఢిల్లీ, ఫిబ్ర 10

1952 సెప్టెంబరులో సహాయపు పారిశ్రామిక గృహనిర్మాణపథకాన్ని ప్రారంభించిన లగాయతు 1960 సెప్టెంబరు 30 వరకు పారిశ్రామిక కార్మికుల నిమిత్తం 95 744 ఇళ్ళను నిర్మించడంపూర్తయింది. ఈకాలంలో మంజూరుఅయినఇళ్ళసంఖ్య 132,5 2.

ఇందులో 42,181 ఇళ్ళ నిర్మాణం ప్రథమ ప్రణాళికా కాలములోను, తక్కినవాటినిర్మాణం ద్వితీయప్రణాళిక మొదటి నాలుగేళ్ళలోను పూర్తి అయింది. కట్టిన ఇళ్ళలో అధికభాగం 79,833 ఇళ్ళు - ప్రభుత్వ రంగంలోనే నిర్మించడం జరిగింది. ఇదేకాలములో ప్రైవేటు యజమానులచేత 14,455 ఇళ్ళు, కోఆపరేటివ్ సొసైటీల ద్వారా 1,428 ఇళ్ళునిర్మించబడ్డాయి

ఈపథకం క్రింద, భారత ప్రభుత్వం రాష్ట్రాలకు ఆర్థిక సహాయం అందచేస్తుంది. ఈ సహాయం వాటి ద్వారా పారిశ్రామిక కార్మికులకు గృహనిర్మాణం నిమిత్తం చట్టబద్ధ గృహనిర్మాణ సంస్థలు, స్థానిక సంస్థలు, పారిశ్రామిక యజమానులు సహకారోద్యమ కోఆపరేటివ్ సొసైటీలవంటి ఆమోదము పొందిన సంస్థలకు పంపకం చేయబడుతుంది.

ఈ ఆర్థిక సహాయాన్ని ఋణముగానేనా, సబ్సిడీగానూకూడా ఇస్తారు. నిర్మాణ వ్యయం పెరిగినందువల్లను, అదనపుసౌకర్యాలను కల్పించడం అవసరమని భావించినందువల్లనూ రెండు గదుల ఒక్క అంతస్తు ఇళ్ళు కట్టడానికి అయ్యేవ్యయాన్ని మొదట అంచనా వేసినదు. 2,700 నుంచి రు. 3,300 కు దరిమిలాను పెంచడం జరిగింది.

1952 సెప్టెంబరునుంచి 1960మార్చిదాకా, యీపథకంక్రింద రాష్ట్రప్రభుత్వాలకు ఇతర నిర్మాణ సంస్థలకు రు. 29.48 కోట్లు కేంద్ర సహాయంగా పంపకం చేయబడింది.

1960 - 61 లో యీ పథకానికి గాను రు. 8 82 కోట్ల ధనసహాయాన్ని కేటాయించారు.

పూరీకి సిక్కిం మహారాజా ప్రయాణం

హైద్రాబాదు, ఫిబ్రవరి10

రెండు దినాల క్రితం హైద్రాబాద్ విచ్చేసిన సిక్కిం మహారాజా యీ వేళ ప్రత్యేక రైలులో పూరీ వెళ్ళిపోయారు. నేడాయన నాగార్జునసాగర్ ప్రాజెక్టును సందర్శించారు. నగరపరిసరాల్లోని ప్రధాన స్థలాలను కూడా ఆయన చూశారు.

సమాజాభివృద్ధికార్యక్రమం- ప్రజల సమధికోత్సాహసహకారం

మహారాష్ట్రలోని పాన్ వేల్ సమాజ అభివృద్ధి బ్లాకులోని వ్యవసాయదారులలో నూరింట నగం మంది మేలు రకపు సేద్యపుపద్ధతులు అవలంబించారు. ఎరువులేమి, నాణ్యమయిన విత్తనాలేమి, జపాను పరిసాగు పద్ధతి యేమి ఇతోధికముగా వుపయోగిస్తున్నారు. నిజానికి యీ బ్లాకులో ప్రజానీకము అనేకమయిన కొత్తకొత్త పద్ధతులు కనిపెట్టినట్లు తెలుస్తున్నారు. మచ్చుకి ఎనిమిది సంవత్సరాలక్రితం యీప్రాంతంలో కూరగాయలు పండించడము చాలా అరుదు. ఇప్పుడో కాలిఫ్లవర్లేమి, టొమాటోలేమి, కాజేజీలేమి. వంకాయలేమి అన్ని రకాల కూరలు ఋతువులోనే కాకుండా యితరకాలాలలో కూడా పండించి 45 మైళ్ళ దూరంలో నున్న బొంబాయికి అమ్ముకానికి పంపుతున్నారు. ఒక సమర్థుడైన రైతు ఎకరానికి 60 మణుగుల వరి పండించగలిగాడు. ఎకరా సగటున ధాన్యపు రాలుబడి 45 మణుగులు అయింది. ఈయన ఒక చక్కనిగొర్రెల ఫారం, కోళ్ళఫారం. పాడి ఫారము గూడా అభివృద్ధి చేశాడు. ఈ పాడి ఫారంనుంచి రోజుకి 120 శేర్ల పాలు లభిస్తాయి. కొన్ని సంవత్సరాల క్రితం యీ ప్రాంతంలో దానిమ్మ పండు గగనకుసుమంగావుండేది. అటువంటిది యిప్పుడు ఒక్క దానిమ్మ పండ్లే కాక అనాస, మామిడి, జామ మొదలైన యితర ఫలాలెన్నో తొడతొక్కిడిగా పండిస్తున్నారు. బంజరులో నూరింట 10వ వంతు భూమి సేద్య యోగ్యముచేసుకొన్నారు.

సహకారం యీప్రాంతంలో చాలా పురోభివృద్ధిలో వుంది. గ్రామాలలో నూరింట 50 వ వంతులలో వున్న వ్యవసాయ కుటుంబాలకి సహకార సంఘాలవల్ల లాభం కలుగుతోంది. 2 సంవత్సరాల క్రింద 18 సహకార సంఘాలు మాత్రం వుండేవి. రయతులకి లభించిన ఋణపు సొమ్ము 2 లక్షల మొదలు రెండున్నర లక్షల వరకూ వుండేది. ఈనాడు 62 సహకారసంఘాలున్నాయి. సాలుకిరు 9 లక్షల ఋణపు సొమ్ము వ్యవసాయదారులకి ముట్టుతోంది ఈ సహకార సంఘాలలో 41 బహుళార్థ సాధకమయినవి. అందులో 2 కేవలమూ వెనుకబడిన తరగతులవారికి ఉపయోగిస్తున్నవి.

156 గ్రామాలుగల కొలాబాజిల్లాలోని యీ బ్లాకు చరిత్ర భారతదేశపు సమాజాభివృద్ధి కార్యక్రమానికి ఒక మచ్చుతునక. ప్రజానీకం సమధికోత్సాహ మయిన సహకార భావాన్ని. కృషిని దేశవ్యాప్తంగా వున్న 3,087 కమ్యూనిటీ బ్లాకులలోనూ ప్రకటిస్తున్నారు. ఈ పురోభివృద్ధికి కారణాలేమిటి? అధికారుల యత్నం, కార్యదీక్ష, ఉత్సాహం, నిర్వహణాశక్తి కాదనడం సబబు కాదు. కానైతే, ప్రజాసహకారం, స్వచ్ఛందమయిన ప్రజాశక్తియొక్క కృషి, ఉత్సాహం ఇందులో ఎంతగానో వున్నాయన్నది గమనార్హమైన అంశం. ముఖ్యముగా గ్రామసీమల్లో ఒక నవచైతన్యము వెల్లివిరిసిందన్నది నిర్వివాదం. గ్రామస్థుల్లో అనేకులు నేడికార్యక్రమంలో యితోధికోత్సాహంతో పాల్గొనడానికి ముందుకు వస్తున్నారు 1952 అక్టోబరు 2 వ తేదీనుంచి 1960 జూన్ 30వ తేదీవరకూ అందిన సమాచారాన్నిబట్టి చూస్తే, ప్రభుత్వం చేసిన ఖర్చు రు. 190.9 కోట్లు కాగా ప్రజలు సమాజాభివృద్ధి కార్యక్రమాన్ని ముందుకు సాగించడానికి యిచ్చిన ఖర్చు రు. 90.6 కోట్లు అని తేలుతున్నది. ప్రజా సహకారం వల్ల కలిగిన మరో ఉపకారం - సేద్యపుదారులు మేలు రకపు సాగు సద్ధతుల్ని ఆమోదించి అవలంబించడము మేలు రకపు విత్తనాలు, ఎరువులు అంతకంతకీ ఎక్కువగా వాడుతున్నట్లు యీక్రింది హంగాలు ఋజువు పరుస్తున్నాయి.

1959 ఏప్రిల్ - జూన్ మధ్య కాలములో ఒక్కొక్క కమ్యూనిటీ బ్లాకుకి సరఫరా అయిన విత్తనాలు సగటున 679 మణుగులు కాగా, 1960 లో అదే కాలానికి యీ సంఖ్య 828 మణుగులు మందు ఎరువుల లెక్క చూస్తే సగటుకి బ్లాకుకి 936 నుంచి 991 మణుగులు పెరిగింది. మేలురకపు పనిముట్ల సంఖ్య సగటున 19 నుంచి 34 వరకున్నా హెచ్చింది. కొన్ని బ్లాకుల్లో ప్రజలు పరిపాలనరీత్యా ఒక్కొక్కసారి సంభవించే జాగుని లెక్కచేయక తమ కృషిమీద 80 మైళ్ళ రోడ్డు వేశారు.

సమాజాభివృద్ధి కార్యక్రమములో మరొక చెప్పదగ్గ హంగం శిక్షణా కార్యక్రమం. ఒక గ్రామసేవకులనేన తయారైంది ఈ వాహిని యొక్క కృషి ముందు ముందు దేశపు సమాజ అభివృద్ధి కార్యక్రమంలో అంతకంతకు వ్యక్తమవుతుంది. 1957 అక్టోబరునుంచి 82 లక్షలకు పైబడ్డ యీ కార్యక్రమములో పాల్గొనగల గ్రామనాయకులు తయారయ్యారు. దేశపు వివిధ భాగాలలో మొత్తం 73 వేల గ్రామ సహాయక శిక్షణా శిబిరాలు నెలకొల్పారు. ఇదికాక దేశం మొత్తం మీద 20 లక్షల మంది సభ్యులుగా వున్న 1 లక్షా 60 వేల యువజన క్లబ్బులు, రైతు సంఘాలు ఏర్పరిచారు. అక్షరాస్యత పెంపొందించడానికి, అక్షరాలు వచ్చినవారికి ఉపయోగకరమయిన సాహిత్యాన్ని అందజేయడానికి సర్వతోముఖమైన కృషి జరిగింది. దేశపు వివిధ భాగాలలో మొత్తం ఒక లక్షా 62 వేల వయోజన గ్రంథాలయాలు, 75 వేల పఠన మందిరాలు, పుస్తకాగారాలు ఏర్పడ్డాయి.

సమాజాభివృద్ధి కార్యక్రమము యొక్క ప్రయోజనము కేవలము యీ అంకెలవల్ల అర్థము చేసుకోవడానికి ప్రయత్నించడము సమంజసం కాదు. గ్రామసీమలో కలిగిన నవచైతన్యం గురించి పైన ప్రస్తావించడము జరిగింది. తత్ఫలితముగా ఆయాగ్రామాల్లో ప్రజానీకం స్థానికమైన సహజ సంపదను వినియోగించడమున్నూ, స్వయం కృషి పైన ఆధారపడడమున్నూ అభ్యాసమైంది. ఈ కార్యక్రమము ప్రారంభమైనది లగాయితు రు 90.6 కోట్లు ప్రజలు యిచ్చారని చెప్పివున్నాము. దేశములో ఇప్పుడు రమారమి నూరింట 88 వంతుల ప్రజలకు పరిపాలనా సౌకర్యాలు కలుగజేస్తున్న 1 లక్షా 80 వేల పంచాయతీలున్నవి ముఖ్యముగా ఆంధ్ర, రాజస్థాన్ రాష్ట్రాల్లో యీపంచాయతీలు చేస్తున్న కార్యక్రమాన్నిబట్టి చూస్తే అనతికాలములోనే ఆయా రాష్ట్రాల్లోని గ్రామస్థులు ప్రభుత్వము తో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుకోవడముతో కాలయాపన చేయడానికి బదులు తమ తమ ఇరవులమీదనే ఆధారపడి స్వయం కృషిద్వారానే తమ కార్యకలాపాలు నిర్వహించుకుంటారన్న సూచనలు గోచరిస్తున్నాయి. పంచాయతీలు తమకి అదనముగా సొమ్ము కావలసి వచ్చినప్పుడల్లా తమంతట తాముగా పన్నులు విధించిన హంగాలు అనేకము వున్నవి. 3 అంచేల పంచాయతీశాఖ పద్ధతి అమలు జరుగుతున్న కొద్దీన్నీ ప్రజాప్రతినిధులకి ఇతోధికమైన బాధ్యతలు సంక్రమించడము, అందువల్ల స్థానికమైన ఇరవులు యింకా ఉపయోగంలోకి రావడము జరిగి తీరుతుంది.

కమ్యూనిటీ డెవలప్ మెంటు కార్యక్రమము మరొక విషయాన్ని ఋజువు చేసింది. గ్రామస్థులయొక్క ప్రయోజనాలు అనేకమని అందువల్ల వివిధ ప్రభుత్వశాఖల మధ్య సమన్వయము అవసరమని ఈ కార్యక్రమము ఆరంభము కాకముందు గ్రామస్థుని స్థితి జాగుపరచడానికి ఎన్నో బ్రహ్మాండమైన స్కీములుండేవి కాని వివిధప్రభుత్వశాఖల మధ్య సమన్వయము లేకపోవడమువల్ల ఆ స్థితి సాధించడము ఏమీ జరగలేదు. అంతేకాక అధికారుల్లోనే యీ సమన్వయ పరిపాలనా పద్ధతి అన్నభావము వేరు తన్నుకో లేకపోయింది. కాగా సమాజాభివృద్ధి కార్యక్రమముద్వారా గ్రామసీమలో ఫలితాలు త్వరితముగా కలగాలంటే సమన్వయ మూ, సమర్థనీయమైన కార్యనిర్వహణ అత్యవసరమన్న విషయము రూఢిఅయింది

ఈ కార్యక్రమము ఏ ఆర్థిక పథకానికిగాని ప్రత్యామ్నాయ మార్గము కాదని మరొకసారి మనవి. మన జాతీయ జీవనములో వున్న కొన్ని వ్యాధులకి యిది ఒక చికిత్స. ప్రజానీకపు ఆర్థిక, సాంఘిక పునరుజ్జీవనము గ్రామసీమనుంచి రాజధానివరకూ కూడా ప్రజాసహకారము లేనిదే సాగదన్నది యీకార్యక్రమము ధ్రువపరిచింది. గ్రామీణ చైతన్యము ప్రజాశక్తి సమీకరణ యీ కార్యక్రమపు సత్ఫలితాలుగా చెప్పవచ్చు

రెవెన్యూ, అభివృద్ధి శాఖాధికారుల సదస్సు నిర్ణయాలు

నల్లగొండ, ఫిబ్రవరి 10

జిల్లా కలెక్టర్ అల్లయార్ ఖాన్ అధ్యక్షతన యిటీవలి జరిగిన జిల్లా రెవెన్యూ, అభివృద్ధి శాఖాధికారుల సమావేశంలో కొత్త మంత్రి సర్వికి పథకంక్రింద 675 కొత్త నీటి వనరుల నిమిత్తం (బావులు) జిల్లాకు కేటాయించబడ్డాయి.

రూ. 4.31 లక్షలు యీ బావుల నిర్మాణానికి అదనముగా కేటాయించబడ్డాయి. గతంలో యీ సంవత్

నగర వార్తలు

జ్యోతిర్వేద సంసత్ అష్టాదశ సమావేశము

సికింద్రాబాదులోని శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవాలయము ప్రక్కన గాయత్రీ దేవాలయము (శివుని గుడి) లో శ్రీ జ్యోతిర్వేద సంసత్ వారి అష్టాదశ సమావేశము 12వ తేదీ ఆదివారము సాయంకాలము 4 గంటలకు శ్రీ చివుకుల అప్పయ్యశాస్త్రి అధ్యక్షతన జరుగును జ్యోతిశ్శాస్త్రముపై ఉపన్యాసములు ఏర్పాటైనవి

శ్రీ త్రిపురారి రామకృష్ణ సిద్ధాంతి (నవాబు పేట సంస్థానము), శ్రీ దేవులపల్లి వెంకట సుబ్రహ్మణ్య సిద్ధాంతి ప్రసంగించెదరు.

మూసీనదిలోనికి నీరు

సంగం బాపూఘాట్ వద్ద మహాత్మా గాంధీ అస్థికల నిమజ్జనం సందర్భంగా మూసీనదిలోనికి ఉస్మాన్‌సాగర్ రిజర్వాయర్ నుంచి ఫిబ్రవరి 11వ తేదీ రాత్రి 11 గంటలనుంచి ఆ మర్నాడు ఉదయం 10 గంటలవరకు నీరు విడుస్తారు. కాబట్టి 11వ తేదీ సాయంత్రం నుంచి నీరు తీసిపోయేవరకు తాత్కాలిక కాలిబాటలపై జనసంచారాన్ని నిలిపివేస్తారు. నదిలో నీటిలోతు సుమారు నాలుగు అడుగులు లేదా 2 వేల క్యూసెక్కులు వుంటుంది.

భాషా నిలయంలో డా. పుట్టపర్తివారి ప్రసంగం

శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయంలో ఈనెల12వ తేదీ ఆదివారం సాయంత్రం 5-30 గంటలకు డా. పుట్టపర్తి శ్రీనివాసాచారి, డాక్టర్ అయ్యదేవర కాళేశ్వరరావుచే రచింపబడిన "వైనావిప్లవము" అను గ్రంథముపై ఉపన్యసిస్తారు. సభకు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగారు అధ్యక్షత వహిస్తారు.

సీతాఫలమండిలో త్యాగరాజ ఆరాధన

త్యాగరాజ ఆరాధనోత్సవం యీ నెల 11 వ తేదీ సాయంత్రం 6 గంటలకు సీతాఫలమండిలో నవ్యాంధ్రకళా కేంద్రం ఆధ్వర్యాన జరుగుతుంది. శ్రీ దుర్గాచలం కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తారు. ఈ సందర్భంలో నృత్య, గీత నాటక ప్రదర్శనాలు యేర్పాటు చేయబడ్డాయి.

టీచర్లకు రు. 100 కనీస వేతనం

మూడో ప్రణాళికారంభంలోనైనా నిర్ణయించాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అభ్యర్థన

(పత్రి. వి.)

హైదరాబాదు, ఫిబ్ర 10

గత ఆదివారం భువనగిరిలో సమావేశమైన రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ కౌన్సిలు, ఉపాధ్యాయవృత్తిలోనియామకానికి మెట్రిక్యులేషన్ కనీస యోగ్యతగా నిర్ణయించాలనీ, అటు ఆంధ్ర రాష్ట్రంలో, ఇటు హైదరాబాదు రాష్ట్రములో హైయర్ గ్రేడు ట్రైనింగు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మళ్ళీ ప్రారంభించడం అభివృద్ధి నిరోధకమైన చర్యఅనీ, తక్కువ వేతనాలపై ఉపాధ్యాయులను భర్తీచేయాలనే ఉద్దేశ్యంతప్ప హైయర్ గ్రేడు ఉపాధ్యాయుల నియామకంలో మరో ఉద్దేశ్యం కనుపడడంలేదనీ, కనుక ఇక ముందు మెట్రిక్యులేషన్ కంటేతక్కువ విద్యార్థులు గలవారిని ఉపాధ్యాయులుగా నియమించడంగాని, హైయర్ గ్రేడు ట్రైనింగులోచేర్చి శిక్షణ యివ్వడం కాని మానాలనీ, ఇప్పుడుద్యోగములోఉన్న నాన్-మెట్రిక్యులేట్లకు, గత సంవత్సరం, ఈ సంవత్సరం శిక్షణకై చేర్చుకొన్న నాన్-మెట్రిక్యులేట్లకు మాత్రమే హైయర్ గ్రేడు ట్రైనింగు పరిమితం చేయవలసిందనీ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించింది ఇట్లు మెట్రిక్యులేషన్ కనీస విద్యార్హతలుగా నిర్ణయింపబడిన ఉపాధ్యాయ వృత్తిలో ఇప్పుడుద్యోగంలో ఉన్న హైయర్ గ్రేడు ఉపాధ్యాయులు యుక్తముగా, కనీస వేతనం రు. 100 ఇవ్వాలనీ, ఎక్కువ విద్యార్హతులుగల వారికి, అదే నిష్పత్తిలో ఎక్కువ వేతనము ఇవ్వాలనీ కూడా ఈ తీర్మానం కోరుతున్నది. వచ్చే అయిదేళ్లలో రాష్ట్ర వ్యాపితంగా నిర్బంధ ఉచిత ప్రాథమిక విద్యాపథకం అమలుజరుపబడనున్నది. సెకండరీ విద్య, సాంకేతికవిద్య విశ్వవిద్యాలయ విద్యాపథకాలుకూడ విస్తృతంగా అమలు కానున్నవి. ఈ పథకాలు అమలు కావాలంటే, ఇంకా మూడవ పంచవర్ష ప్రణాళికాకాలంలోని సమాజ వికాస కార్యక్రమాలు విజయవంతం కావాలంటే పల్లెనుండి పట్టణం దాకా వ్యాపించిఉన్న ఉపాధ్యాయుల సేవాసహకారాలు చాలా కావలసి ఉంటుంది. ఉపాధ్యాయసంఘం తన సభ్యులపై గల ఈ గురుతర భారాన్ని గుర్తించి ఉన్నది. వారు మనః పూర్తిగా ఈ గురుతర బాధ్యతలు నెరవేర్చడానికి మూడవ పంచవర్ష ప్రణాళికారంభంలోనే పైనపేర్కొన్న కనీసవేతనము ప్రకటించి, వర్తింపజేయాలని రాష్ట్ర కౌన్సిల్ కోరినది.

వచ్చే సంవత్సరకాలములో సంఘ కార్యక్రమానికి ఆధారభూతమైన ఒక పాలసీ తీర్మానంలో రాష్ట్ర కౌన్సిల్ పైవిధంగా పేర్కొన్నది. ఇంకా ఈ పాలసీ తీర్మానంలో ఉపాధ్యాయుల ఐక్యసంఘటన, ఐక్యకార్యాచరణ యందు కౌన్సిలు తన విశ్వాసాన్ని వ్యక్తపరుస్తూ, రాష్ట్రంలోని ఉపాధ్యాయులందరూ-ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత పాఠశాలలలోనివారూ, విశ్వవిద్యాలయ, కళాశాలలలోనివారూ, గవర్నమెంటు, ఎయిడెడ్, స్థానిక సంస్థల పాఠశాలలలోనివారూ, అందరూ-ఏకమై తమ వృత్తి గౌరవాన్ని పెంచడానికీ, తమ హక్కుల సంరక్షించడానికీ, భావి జాతినిర్మాణ కార్యాన్ని నిర్వహించడానికీ పూనుకోవలసిందనీ కౌన్సిలు విజ్ఞప్తిచేసినది

పంచాయతీ రాజ్య విజయానికి ఉపాధ్యాయుల సంపూర్ణ సహకారాన్ని మరొకమారు ప్రకటిస్తూ, ఆంధ్ర రాష్ట్రములోని జిల్లా, తాలూకా బోర్డుల అసమర్థ పరిపాలన, బంధు, మిత్ర పక్షపాతం, రాజకీయాల రగడ, వీటిలో ఉపాధ్యాయులు సతమతం కావడం, ఇవ్వటి పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులు జరుగకుండా చూడాలని వీటికి సంబంధించిన అందరికీ రాష్ట్రకౌన్సిలు హెచ్చరికచేసినది. నిర్బంధ ఉచిత ప్రాథమిక విద్యాపథకము అమలు జరుపడంలో వచ్చేసాధక బాధకాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఏప్రిల్ ఆఖరు వారంలో బోధన్‌లో జరుగబోయే రాష్ట్ర సంఘవార్షికోత్సవాలలో ఒక సమగ్ర నివేదిక సమర్పించవలసిందిగా కార్యవర్గానికిఆదేశమివ్వబడినది. విద్యావిధాన స్వరూప నిర్ణయములో, నిర్వహణలో ఉపాధ్యాయ సంఘాలకు భాగస్వామ్యం ఉండాలనీ, పంచాయతీసమితుల జిల్లా పరిషత్తుల విద్యా విషయక స్థాయీ సంఘాలలో ఉపాధ్యాయులకు ప్రాతినిధ్యమివ్వాలనీ, విజ్ఞానశాస్త్రం, బోధన పద్ధతులు, విద్యా విధానము వడిగా మారుతున్న ఈ రోజులలో సంవత్సరమో, రెండు సంవత్సరాలో ట్రైనింగు స్కూళ్లలోను, కాలేజీలలోను ఇచ్చేశిక్షణ, ఉపాధ్యాయులకు చాలదు. కనుక వృత్తిలో ప్రవేశించిన తర్వాత నిరంతరంగా వారికి తమ యోగ్యత పెంచుకోవడానికి తగిన సౌకర్యాలు కల్పించాలనీ పాలసీ తీర్మానంలో పేర్కొనబడిన ఇతరఅంశాలు

పాలసీ తీర్మానం ఆమోదించిన రాష్ట్రకౌన్సిల్ సమావేశానికి అనాడే క్రొత్తగా ఎన్నికైన రాష్ట్రసంఘాధ్యక్షులు శ్రీరాంచందర్ సింగుగారు అధ్యక్షత వహించారు ప్రధానకార్యదర్శి శ్రీసి. రామయ్యగారు పాలసీ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. రాష్ట్రకౌన్సిలు ఆమోదించిన ఇతర తీర్మానాలలో, పే కమిటీ సిఫారసులవల్ల ఏమీలాభం పొందక రు. 130-190, రు. 81-130. రు. 154-275 గ్రేడ్లలో పనిచేస్తున్న మిగిలిపోయిన 65 శాతం తెలంగాణా ఉపాధ్యాయులకు, క్రొత్త వేతనాల స్కేళ్లను వర్తింపచేయాలనీ, 1-11-1958 తర్వాత నియమింపబడిన మెట్రిక్యులేటు ఉపాధ్యాయులకు పే కమిటీ సిఫారసు చేసిన మేరకు కనీస వేతనము రు. 45 కరువు భత్తెం వర్తింపజేస్తూ, ఎక్కువ చెల్లింపబడినదనే పేరుతో ఇదివరకు వారి వద్ద నుండి రాబట్టిన మొత్తాలను తిరిగి చెల్లించాలనీ, వాలంటరీ పాఠశాలల ఉపాధ్యాయులకు రు. 31-45 గ్రేడు వర్తింపజేయాలనీ, తెలంగాణా గ్రేడులలో ప్రమోషను దొరికిన వారికి క్రొత్త కరువు భత్తెం వర్తింపజేయాలనీ, హైదరాబాదు నగరాలన్నీ "ఏ" తరగతి నగరముగా పరిగణించాలనీ, నగరంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులపై వృత్తిపన్ను విధింపరాదనీ, అన్ని భాషల ఫస్టుగ్రేడు పండితులకు, ప్రేండుగ్రాజువేట్లతో సమానముగా 90-210 గ్రేడులో మూడు అడ్వాన్స్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలనీ, మల్టిపర్పస్ హైయర్ సెకండరీ స్కూళ్ళ 11, 12 తరగతులకు బోధించు అన్ని భాషల పండితులకు ఎమ్. ఏ. ట్రేనింగు పొందినవారితో సమానముగా 150-280 గ్రేడు ఇవ్వాలనునవి చేరిఉన్నవి.

అగ్నినిరోధక వారం

కరీంనగర్, ఫిబ్ర 10

అగ్నినిర్వాపక (నిరోధక) వారోత్సవాలు యీ నెల 7 న యిక్కడ బడిపిల్లల ఊరేగింపుతో ప్రారంభమయ్యాయి.

రాష్ట్రంలో గృహ వసతి

— శ్రీ పిడతల రంగారెడ్డి, (ప్రణాళికా సమాచార శాఖల మంత్రి)

తిండి, బట్ట, ఇల్లు మనుష్యులందరికీ అన్నిటికంటేముందు కావలసినవి. మొదటి రెండిటి విషయంలో కరువు నేదిలేకుండా దేశంలో ప్రజలందరికీ సమృద్ధిగా లభించేట్టు చేయాలనే ఉద్దేశంతో ప్రణాళికా కార్యక్రమంలో వ్యవసాయోత్పత్తికి అత్యంత ప్రాముఖ్యం యిచ్చి తర్వాత పరిశ్రమల వృద్ధికిగూడా కృషి చేస్తున్నాము. నిలువనీడ అనేదిగూడా అన్ని తరగతుల ప్రజలకూ ఏర్పరచవలసిన బాధ్యత ఉన్నది ఆ నీడ గూడా నాలుగునాళ్ల పాటు నమ్మదగినదిగా ఉండాలిగాని ఏడాదిలో కొంత భాగమే ఉపయోగించి వానాకాలం రాగానే కొట్టుకుపోయేదిగా ఉంటే లాభం లేదు. అడవుల్లో, పల్లెల్లోనే గాక పట్టణప్రాంతాల్లోగూడా చాలామంది కిని అలాంటి సౌకర్యం లేదు. కష్టించి బ్రతికేవారెందరో సరియైన స్థలం కూడా లేక నదుల ఒడ్డులనో, కాలువ గట్టులమీదో చిన్నచిన్న గుడిసెలూ, పాకలూ వేసుకుని ఉంటారు. వాన, వరదరాగానే అవి కొట్టుకుపోకవి అందుకనే ప్రతి వర్షకాలంలోను అనేక ప్రాంతాల్లో వందలకొలది ప్రజలు నీలువ నీడ లేకుండా పోయినారని వింటుంటాం. ఇదేగాక వీరికంటే కొంచెం ఆర్థిక పరిస్థితి మెరుగున ఉన్నవారికికూడా గృహ వసతి అన్నిచోట్లా సరిగా ఉండదు. పనిచేసే కర్మాగారాలు మొదలైనవాటికి చేరువగా ఇళ్ళు దొరకవు. అద్దెలు ఎక్కువగాపెట్టినా అత్యవసరమైన సౌకర్యాలన్నీ ఉండవు. ఈ ఇబ్బందులన్నీ తొలగించడానికి అన్ని తరగతుల వారికీ సరివడే గృహ వసతి పథకాలు ప్రణాళికలలో భాగంగా అమలు పెట్టవలసి ఉంది

మొదటి ప్రణాళికా కాలంలో ఇలాంటి పథకాలు ప్రారంభం అయినవి. గ్రామ ప్రాంతాలకు ప్రత్యేకంగా ఒకటి, నగర ప్రాంతాలకు మరొకటి, పారిశ్రామిక కార్మికుల కొకటి, తక్కువ ఆదాయం గలవారి కొకటి. మురికిపేటల్లో ఉండేవారి సహాయానికి మరొకటి యీ పథకాలు తయారైనవి. ఆంధ్రప్రాంతపు నగరవాసుల సౌకర్యంకోసం 2700 ఇండ్లుకట్టే నిమిత్తం సహకార సంఘాలకు ఋణాలు దొరికినవి: వాటిలో ప్రథమ ప్రణాళిక అంతం అయ్యే వరకు 1621 ఇండ్లు పూర్తి అయినవి. ఇదేమాదిరి గ్రామీణ ప్రాంతాలలో 219 గృహాలు నిర్మించటానికి ఋణాలిచ్చి వాటిలో 135 కట్టడంపూర్తయింది. తక్కువఆదాయం గలవారి సహాయార్థం ఆంధ్ర ప్రాంతములో 12 పురపాలక సంఘాలకు, ఒక జిల్లాబోర్డుకు, 14 పంచాయతీలకు కలిసి రు. 18 89 లక్షలవరకూ ఋణం లభించింది. ఇదిగాక స్థలం సేకరించి అభివృద్ధిచేసే నిమిత్తం మూడు పురపాలక సంఘాలకు రు. 6 55 లక్షల వరకు ఋణందొరికింది. అదేకాలంలో తెలంగాణా ప్రాంతంలో నగరవాసుల సౌకర్యంకోసం కేంద్ర ప్రభుత్వంనుంచి లభించిన రు. 12 లక్షలతో నాటి హైదరాబాదు ప్రభుత్వం రెండుగదులుగల ఇండ్లు 300నిర్మించి రోడ్డురవాణా శాఖకు అసలుధరకు విక్రయించారు. ఇదిగాక కేంద్ర ప్రభుత్వం రు. 49.95 లక్షలు సహాయంగానూ. రు. 49 99 లక్షలు ఋణంగాను యిస్తే దానితో ఒకటేగదిగల ఇండ్లు 394 నిర్మించబడ్డవి, ఈఇండ్లకు తగిన సౌకర్యాలు సమకూర్చుటానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 30 లక్షలు మంజూరు చేసిం. తక్కువ ఆదాయం గలవారికై కేంద్ర ప్రభుత్వం ఒక కోటి రూపాయల ఋణం మంజూరు చేశారు. దీనితో ప్రథమ ప్రణాళిక పూర్తి అయ్యేటప్పటికి 1868 గృహాలు నిర్మింపబడుతూవున్నవి.

రాష్ట్రపు రెండవ ప్రణాళికలో గృహ నిర్మాణ కార్యక్రమానికి రు. 495 68 లక్షలు కేటాయించారు ముక్కి పేటలను బాగు చేయటానికీ. పాకీ పనివారికి గృహసౌకర్యం సమకూర్చేందుకు ఏర్పడ్డ పథకం క్రింద 1080 ఇండ్లు నిర్మింపబడుతున్నవి; 2100 స్థలాలకు కావలసిన సౌకర్యాలు చేకూరుస్తున్నారు; పైగా 114 ఎకరాల భూమిని గృహ నిర్మాణానికి అనుకూలంగా తయారు చేస్తున్నారు. రెండవ ప్రణాళిక ముగించేటప్పటికి తక్కువ ఆదాయం గలవారికై 5223 గృహాలు పూర్తి అవుతవి వీటిలో సహకార నిర్మాణ సంఘాలు కట్టించేవి 2800; స్థానిక సంస్థలు నిర్మించేవి 821. మిగిలిన 1607 ప్రభుత్వం యాజమాన్యాన్నే తయారవుతున్నవి. గ్రామీణ ప్రాంతాల్లో గృహ నిర్మాణానికై తయారైన పథకాన్ని అనుసరించి 255 గ్రామాలకు "మాస్టరు ప్లాన్లు" తయారవుతవి.

మొదటి రెండు ప్రణాళికల కాలములో కొన్ని ప్రత్యేక తరగతులవారి కోసం ఏర్పడ్డ వివిధ పథకాలక్రింద యీ కొంత అభివృద్ధి జరిగింది. కాని వీటితో గృహవసతి సమస్యకు సమగ్రమైన పరిష్కారం దొరకదు. నిర్మాణము జరుగుతున్నకొద్దీ అవసరాలు గూడా పెరుగుతూనే ఉన్నవి. స్థలాల ధరలు పెరుగుతుండటంవల్ల స్వంతంగా ఇళ్లుకట్టుకోదలచు కున్నవారికి వీలు గాకుండా ఉన్నది. ఇలాంటి ఆటంకాలు తొలగించి గృహనిర్మాణం శీఘ్రగతిని జరగటానికి ప్రభుత్వం అవకాశం కల్పించవలసి ఉంది ముఖ్యంగా అవసరమైన అన్ని సౌకర్యాలతో తగిన స్థలాలు ప్రజలకు లభించేట్టు చేయవలసిఉన్నది. మూడవ ప్రణాళికలో యీలాంటి విధానానికి అనుగుణమైన కేటాయింపులు జరుగుచున్నవి

క్రొత్త పరిశ్రమలు ఏర్పడటం ఉన్నవి పెంపొందటం జరుగుతున్నది కాబట్టి కార్మికులకు ఆధునిక సౌకర్యాలతో ఇండ్లుకట్టించి ఇయ్యవలసిఉన్నది. పారిశ్రామిక గృహనిర్మాణ పథకం క్రింద కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు, పరిశ్రమల యజమానులకు, పబ్లిక్ సంస్థలకు, కార్మిక సహకార సంఘాలకు ఋణాలు, గ్రాంటులు గూడ ఇస్తున్నది. ఇదేమాదిరి స్వల్ప ఆదాయం గలవారికోసం 1954 లో ప్రారంభం అయిన పథకం క్రింద దీర్ఘకాల ఋణాలు సంవత్సరానికి రు. 6,000కు మించకుండా రాబడి ఉన్నవారందరికీ లభిస్తున్నవి. వ్యక్తులు గానీ, సహకారసంఘాలుగానీ. ధర్మాదాయసంస్థలు, వైద్యశాలలు మొదలైనవి యీ పథకం క్రింద ఋణాలు తీసుకోవచ్చు. ముఖ్యంగా నగర ప్రాంతాలలో యీ ఋణాలకోసం చాలా మంది ముందుకువస్తున్నారు. ఈ నగరప్రాంతాలలోనే మురికిపేటలనేవి మిక్కుటంగా ఉన్నవి. ప్రతిజిల్లా కేంద్రంలోనూ కొన్ని భాగాలు మానవ నివాసయోగ్యంగా కనిపించనివి ఉంటూనేఉన్నవి. దీనికి ముఖ్య కారణం ఆ ప్రాంతాల్లో ప్రజలు ఒక నిర్ణీతపథకం ప్రకారం కాకుండా కాలక్రమేణా అవసరాలిబట్టి అడ్డదిడ్డంగా గుడిసెలు మొదలైనవి వేసుకొని ఆరోగ్య సూత్రాలు పరిగణించకుండా కాలక్షేపం చేస్తుండటమే. పురపాలక సంఘాలు మొదలైనవాటికి ఇట్టినగర ప్రాంతాలను అనుకున్నంత సులభంగా బాగుచేయటం సాధ్యం కాదు. వారు ఏమార్పు తేవాలన్నా అక్కడున్న జనమే ఆటంకాలు కలిగిస్తూఉంటారు. అట్టివారికి వేరేప్రాంతంలో ఒక నిర్ణీత పథకం ప్రకారం నివాసయోగ్యమైన ఇళ్ళుకట్టించిచూపిస్తేనే వారు అక్కడి నుంచి తరలిపోవటానికి అంగీకరిస్తారు. ఇట్టి మురికిపేటలనే వాటిని చూసి ఇతరదేశస్థులే గాక మన నాయకులు గూడా అనేకవిధాల విచారం వెలిబుచ్చటం జరిగింది. ఇప్పుడు మన నగరాలకు విదేశ యాత్రికులు గూడా ఆహ్వానిస్తున్నాము కాబట్టి వాటిలో అన్ని ప్రాంతాలను ఆధునిక సౌకర్యాలతో సుందరంగా ఆరోగ్యకరంగా మార్చవలసి ఉంది రెండవ ప్రణాళికాలంలో కొద్దిగా మురికిపేటలనిర్మూలనం జరిగిందిగాని ఇంకా అనేక నగరాలలో యీ పని జరగవలసి ఉంది ఇలాంటి ప్రదేశాల్లో చిరకాలంనించి నివసిస్తున్న పాకీవారు మొదలైనతరగతులవారందరికీ క్రొత్తఇండ్లు కట్టించి వాటి అద్దెలు వారు భరించేస్థాయిలో నిర్ణయించి అత్యవసర సౌకర్యాలన్నీ కల్పించినప్పుడే యీ మురికిపేటల సమస్య సంపూర్ణంగా పరిష్కారంఅవుతుంది.

ఇక పల్లెటూళ్ళలో ఇళ్ళ సంగతి గ్రామ పునర్నిర్మాణ కార్యక్రమంలో ముడివడివున్న ఒక పెద్దసమస్య. చాలా వరకు ఇప్పటి కాలపు అవసరాలను బట్టిచూస్తే పల్లెలలోని ఇండ్లు ఇంట్లే కావు అక్కడ క్రొత్తఇండుకట్టించటం అంటే పల్లెలనే మొత్తంగా తిరిగికట్టడమన్నమాట ఇది ప్రభుత్వము తనంత చేయగల పని గాదు. పల్లెలలో ఉండే ప్రజలే తమ అవసరాలిన్నగుర్తించి, తమకు అందుబాటులో ఉన్న వస్తు సామగ్రితో సులభంగా ఆరోగ్యకరమైన జీవిత విధానం ఏర్పరుచుకునేట్టు సలహా, సహాయం ప్రభుత్వము ఇయ్యగలదు. క్రొత్తగా చక్కని ఇండ్లు కట్టుకునేపద్ధతి గ్రామీణులకుచూపి నేర్పించటానికి ఆదర్శ గృహ రూపాలను నిర్మించి ప్రదర్శించటానికి ఒక సాంకేతిక సంస్థ ఉంటే యీపని ఫలవంతంగా సాగిపోతుంది ఇలాంటి గ్రామీణ గృహ విభాగం ఒకటి మూడవ ప్రణాళికా కాలంలో నెలకొల్పబడుతుంది.

సర్‌పంచ్‌గా మహిళ ఎన్నిక

జువెళ్ళ గ్రామపంచాయతీ ఎన్నికలు

సిరిసిల్ల, ఫిబ్రవరి 10

సిరిసిల్ల తాలూకా (కరీంనగరము జిల్లా) జువెళ్ళ గ్రామములో జనవరి 21వ గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగాయి. మొత్తము 10 సీట్లలో 6సీట్లు కాంగ్రెసు సాధించినది. మిగతా 4 సీట్లకు స్వతంత్రులు గెలిచారు.

ఈనెల 4వ సర్‌పంచ్ ఎన్నిక జరిగి శ్రీమతి పి. రత్నమ్మ ఎన్నికైనారు శ్రీ ఏ చంద్రయ్య ఉప సర్‌పంచ్‌గా ఎన్నికైరి.

పంచాయతీ కమిటీ సభ్యులు వీరు: పి లక్ష్మారెడ్డి, పి. రంగారెడ్డి, కె. రాఘయ్య, కె. నారాయణ, పి. రాజయ్య, పి. పోతయ్య, యస్. మల్లయ్య, జి. రాములు.

సివిల్ పెన్షనర్ల సంస్థకు విరాళాలు

రాష్ట్ర కార్యదర్శి ప్రకటన వివరాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 10

కర్నూలు జిల్లాలోని కొంతమంది సర్వజన శ్రేయోభిలాషులు తక్కువ పెన్షను తీసికొను పెన్షనర్ల పట్ల చూపిన ఔదార్యమునకు రాష్ట్ర సివిల్ పెన్షనర్ల సంస్థ కార్యదర్శి కృతజ్ఞతలు తెలుపుతూ చేసిన ప్రకటనలో విరాళాలిచ్చిన వారిపేర్లు పేర్కొన్నారు.

మేనేజింగు కమిటివారు శ్రీ మహమ్మదు హైదరు అలీఖాను గారిని కర్నూలుజిల్లాకు పంపిరి. వీరు రిటైర్డు ఎక్సైజు సూపరింటెండెంటు వీరు ఎసోసియేషన్ జాయింటు సెక్రెటరీగా పనిచేయుట యేగాక కర్నూలుజిల్లాసబ్ కమిటీ అధ్యక్షులుగావుంటూ ఖజానాదారుగాను పనిచేయుచున్నారు. వీరు కర్నూలు జిల్లాలో కొద్ది రోజులు మాత్రమే యుండి ఈ క్రింది గౌరవనీయులైన సత్‌హృదయులవద్ద విరాళములు వసూలు చేసినారు.

శ్రీ కె. ఈశ్వరయ్య బ్యాంకర్ గారు రు. 216, శ్రీ కె. నాగిరెడ్డి, యమ్.యస్. కాంతి అండ్‌కో. శ్రీ స్వామిరెడ్డి, శ్రీ మూంజీకంజీ, శ్రీ అనంత సుబ్రహ్మణ్యం, శ్రీ దగ్గాతిమ్మయ్య, శ్రీ జి. పుల్లారెడ్డి, శ్రీ కాశీరెడ్డి, శ్రీ వెంకటప్ప శ్రీ అబ్దుల్ గఫూర్, శ్రీ అబ్దుల్‌రహీమాన్ ఖాను, శ్రీ పెద్ద వెంకటసుబ్బయ్య, శ్రీ మహమ్మదు ఇస్మాయిల్ ఒక్కొక్కరు రు. 116 చొ॥ మొత్తం రు. 1892 విరాళములు ఇచ్చిరి. శ్రీ సయ్యదు దావూదు, శ్రీ యమ్ కొండయ్య రు 101 చొ॥ రు. 202 లున్నూ, శ్రీ కె. వెంకటచెట్టి రు. 55 లున్నూ, శ్రీ ఇ. సుబ్బయ్య, శ్రీ రామలింగం, శ్రీ ఆర్. గణపతిచెట్టి, శ్రీ కె వెంకటస్వామి, శ్రీ అనంతరాములుచెట్టి. యమ్. యస్ వుస్మాన్ స్టోర్సు, శ్రీ బడాసాబ్, శ్రీ మీయాసాబ్ మియా, శ్రీ సుబ్బారాయడుచెట్టి, శ్రీ నాగభూషణంచెట్టి. శ్రీ పసుపుల్లి సుబ్బారాయడుచెట్టి. శ్రీ రామచంద్రచెట్టి ఒక్కొక్కరు రు. 51 చొప్పున మొత్తం రు. 612 లున్నూ, శ్రీ మురళీధర్ కిషన్‌దాస్, శ్రీ కాశీరెడ్డి రు. 50 చొ॥ మొత్తం రు. 100 న్నూ, గనీ గ్రామస్థులగు శ్రీ వై. వెంకటయ్య రు. 25 విరాళములు యిచ్చిరి, మొత్తంవిరాళములు రు. 2,602

ఎసోసియేషన్ సభ్యులు పైదాతలకు కార్లు, బస్సులు అదనుకు ఇచ్చిన ఉదారులకు కృతజ్ఞతాభి వందనములు తెలుపుతున్నారని ప్రకటనలో వివరించబడింది.

ముఖ్యమంత్రికి పిమ్మట మేయర్‌కు గౌరవస్థానం

బొంబాయి సమావేశం నిర్ణయాలపై శ్రీ వేదప్రకాశ్ దుసాజ్ వివరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 10

ముఖ్యమంత్రి తర్వాత మున్సిపల్ కార్పొరేషన్ మేయర్లకు రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో జరిగే కార్యక్రమాలలో ప్రాతినిధ్యం యిస్తామని కార్పొరేషన్ సభ్యుల సమావేశంలో వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకు సిఫార్సు చేయబడిందని హైదరాబాద్ మేయర్ శ్రీ వేదప్రకాశ్ దుసాజ్ బొంబాయి నుంచి తిరిగి వచ్చి విలేఖరులతో అన్నారు.

శ్రీ దుసాజ్ యిటీవల బొంబాయిలో జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ల సమావేశంలో పాల్గొని నిన్న పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ యింకా యిలా చెప్పారు: ఢిల్లీలో ప్రధాని తర్వాత మేయరుకు ప్రాతినిధ్యం యివ్వబడుతోంది. కేంద్ర ప్రభుత్వ స్థాయిలో యెక్కువ ప్రత్యేకతలు, మున్సిపల్ కౌన్సిలర్లకు (వారి అర్హతలను బట్టి) సంక్రమింపచేయాలన్న అంశం పరిశీలించి కృషి చేయడానికి సభ్యులు సమావేశంలో నిశ్చయించారని ఆయన ప్రకటించారు.

కార్పొరేషన్లకు ప్రత్యేక పోలీసు శాఖను ట్రాఫిక్, నిర్వహణ శాఖల నమూనాలలో యేర్పాటు చేసి తమ కార్యక్రమాల నిర్వహణకు సహకరించే విధంగా రూపొందించాలని సమావేశంలో సూచించబడింది.

కార్పొరేషన్ల విధుల నిర్వహణలో మేయర్లు అజమాయిషీ చేసే అధికారాలు సంక్రమింపచేయాలని రాష్ట్ర ప్రభుత్వాలను కోరుటకు సమావేశములో నిర్ణయం తీసుకో బడిందని మేయర్ చెప్పిరి. సమావేశములో యింకా అఖిలభారత మున్సిపల్ మేయర్ల సంఘాన్ని నెలకొల్పడానికి నిశ్చయిస్తూ దానికి కావలసిన యేర్పాట్లు చేయుటకు యీ క్రింది ప్రాంతాలకు చెందిన మేయర్లతో ఒక ఉపసంఘాన్ని నియమించటం జరిగింది. ఆ సంఘంలో మైసూరు, బొంబాయి, ఢిల్లీ, హైదరాబాదు, కాన్పూరు, కలకత్తా నగరాలకు చెందిన మేయర్లు సభ్యులుగా వుంటారని శ్రీ వేదప్రకాశ్ దుసాజ్ వివరించారు.

"డా॥ జీవరాజ్ మెహతా కోరిక"

అహ్మదాబాదు, ఫిబ్ర 10

"తన మరణానంతరం తన మృతకళేబరాన్ని ఏదయినా ఆస్పత్రికి ఇచ్చినయెడల పోస్టుమార్టమ్ చేసుకొనే విద్యార్థులకు సౌకర్యం కాగలదనీ, అట్లుచేయాల్సిందిగా" గుజరాత్ ముఖ్యమంత్రి డాక్టరు జీవరాజ్ మెహతా వారి కుటుంబాన్ని కోరారు.

అహ్మదాబాదు సివిల్ హాస్పిటల్ శత సంవత్సర జయంత్యుత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన సైంటిఫిక్ ప్రదర్శనకు ప్రారంభం చేస్తూ శ్రీ మెహతా పై విధంగా తెలిపారు.

వైద్య విద్యా పరిశోధనకు విద్యావంతులందరూ కూడ దీన్ని ఆచరిస్తే బాగుంటుందనీ, పోస్టుమార్టెమ్‌కు కళేబరాలు చాలా తక్కువగా ఆస్పత్రులకు లభ్యమౌతున్నాయనీ తెలియజేశారు. 74 ఏండ్లవృద్ధుడు శ్రీ మెహతా. గుజరాత్ గవర్నరు శ్రీ మెహిదీ నవాజ్ జంగ్ యిదివరకే తనకళ్ళను "కళ్ళనిధి"కి దానం చేశారని కూడ ముఖ్యమంత్రి శ్రీ మెహతా అన్నారు.

ఆమరణ నిరాహార దీక్ష

నిజామాబాద్, ఫిబ్ర 10

నిజామాబాద్ బీడీ మజ్దూర్ సంఘ కార్యదర్శి శ్రీ ఎ. సీతారాం యీ నెల 10 నుంచి కలెక్టర్ కార్యాలయం యెదుట ఆమరణ నిరాహార దీక్షను ప్రారంభిస్తారని తెలుస్తున్నది

కార్మికుల కష్టాలను తీర్చనందున శ్రీ సీతారాం నిరసనగా యీ నిర్ణయానికి వచ్చినట్లు చెప్పబడుచున్నది.

కౌల్దారీ బిల్లు సెలెక్టుకమిటీ మీటింగు

హైద్రాబాద్, ఫిబ్రవరి 10

ఆంధ్రప్రదేశ్ కౌల్దారీ బిల్లు సంయుక్త పరిశీలక సంఘం యీ నెల 14 మధ్యాహ్నం 3 గంటలకు లెజిస్లేటివ్ కౌన్సిల్ హాలులో సమావేశమవుతుంది.

భారత దేశానికి రష్యా వైస్ ప్రెసిడెంట్ రాక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

భారత ప్రధాని ఆహ్వానముపై రష్యా మంత్రిమండలి ప్రథమ ఉపాధ్యక్షుడు శ్రీ బోసిగిన్ ఫిబ్రవరి 20వ తేదీన ఇండియా వస్తారు. ఆయన ఇండియాలో 15 రోజులుంటారు.

10 వ సంయుక్త వారము
ఎన్. ఎ. టి. వారి
సీతారామ కళ్యాణమ్
(తెలుగు)
కమల్ రాజేశ్వర్
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 2-0, 5-45, 9-30.
మరియు
రాజరాజేశ్వరి- వరంగల్
సుందర్ - ఖమ్మం
నేటినుండి:
అశోక్ - నిజామాబాద్
ఈస్టుఇండియా విడుదల.
(Trupix.)

4 వ సంయుక్త వారము
పంచదీప్ చిత్రా వారి
ఆంచల్

జిల్లా కలెక్టర్ ఆఫీసు, ఆదిలాబాదు.

ప్రకటన

అసిస్టెంటు పోలీసు ప్రాసిక్యూటింగ్ ఆఫీసర్లను ఆదిలాబాదు జిల్లాలో నియమించుటకు దరఖాస్తులు 25 ఫిబ్రవరి 1961 సం॥ వరకు స్వీకరింపబడును.

అర్హతలున్న అభ్యర్థులు వారి స్వంత ఖర్చులతో ఆదిలాబాదులో జరుపబడు ఇంటర్వ్యూకు పిలువబడుదురు. సెలక్టు అయిన వారు ఆరుమాసములు ప్రభుత్వముచే నియమింపబడిన శిక్షణ పొందవలయును. దరఖాస్తులు తెల్లకాగితముమీద ఈ క్రింద పేర్కొనబడిన అంశములతో నిండియుండవలెను.

1. అభ్యర్థి పూర్తి పేరు.
2. తండ్రి పేరు.
3. కులము మరియు మతము.
4. ప్రస్తుత చిరునామా
5. అభ్యర్థి పుట్టిన తేది, స్థలము.
6. విద్యార్హతలు.
7. పూర్వ వృత్తి వివరములు.
8. తదితర అత్యవసర సమాచారములు.
9. దరఖాస్తులు కలెక్టరుఆదిలాబాదుచిరునామాకు రిజిస్టరుపోస్టులో పంపవలయును. కవరు పై భాగమున "అసిస్టెంట్ పోలీసు ప్రాసిక్యూటింగ్ ఆఫీసర్ల నియామకమునకై దరఖాస్తు"అని వ్రాయవలయును.

నియమబద్ధమైన అర్హతాపత్రముల కాపీలను దరఖాస్తువెంట జతపరుపవలయును. పది రూపాయల రుసుము ఏ ప్రభుత్వ ఖజానాలోనైన లేక స్టేటుబ్యాంకు బ్రాంచిలో "XXIII పోలీసు మిస్‌లేనియస్" హెడ్డుకు చెల్లించి చలానా దాఖలు చేయవలెను. యుద్ధములో పనిచేసిన అభ్యర్థులు మరియు వెనకబడ్డజాతులు, కులములకు సంబంధించిన అభ్యర్థులు షెడ్యూల్డు క్లాస్‌వారు, షెడ్యూల్డు ట్రైబులు పై రుసుము చెల్లించనవసరములేదు.

అర్హతలు:- ఈ క్రింద పేర్కొనిన అర్హతలు లేని అభ్యర్థి పై పదవికి నియమింపటకు అర్హుడుకాడు.

అ. 1 వ తేదీ ఆగస్టు 1961 తారీఖునకు ఏ అభ్యర్థి వయస్సు (34) ముప్పది నాలుగు సంవత్సరములు నిండి యుండరాదు.

ఆ. ఆంధ్ర ప్రదేశ్‌నందు ఏ విశ్వవిద్యాలయముకాని లేక ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వముచే గుర్తింపబడిన ఏ యితర విశ్వవిద్యాలయము యొక్కగాని లా గ్రాజువేషన్ కలిగి యుండవలయును.

ఇ. తెలుగు మరియు ఉర్దూ లేక మరాఠీలో ప్రవీణులై యుండవలెను.

ఈ. మూడు సంవత్సరములకు తక్కువకాకుండ క్రిమినల్ న్యాయస్థానములో న్యాయవాది వృత్తి చేసి యుండవలయును.

ఉ. అభ్యర్థులు తప్పక ప్రభుత్వపు జనరల్ ఎడ్మినిస్ట్రేషన్ ఆర్. ఎ. శాఖ తారీఖు 20-4-59 యొక్క 3 వ మరియు 4 రూల్సుప్రకారము జతపరచిన రెండవ షెడ్యూలులో పొందుపరిచినప్రకారము అర్హతాపత్రము దాఖలు చేయవలయును.

సం॥ వి. శ్రీనివాసాచారి, ఐ. ఏ. ఎస్.

కలెక్టరు ఆదిలాబాదు.

ప్రకటన

"ఇందుమూలముగా తెలియ చేయునదేమనగా గవర్నమెంటు మెడికల్ స్టోర్సు యొక్క ఉపయోగపడని సామగ్రి ది. 23-2-61, 24-2-61, 25-2-61 మూడు రోజులు వరుసగా మధ్యాహ్నము 2 గంటల నుండి వైద్యశాఖా డైరెక్టర్ కార్యాలయమువద్ద బహిరంగముగా వేలం వేయబడును.

పదరు వేలం వేయబడు సామగ్రిని పై ఆఫీసులో మెడికల్ స్టోర్స్ సెక్షన్‌వద్ద ఉదయము 11 గంటలనుండి సాయంత్రము 5 గంటలలోగ ఏ రోజునైనను కొనదలచినవారు వచ్చిచూచు కొనవచ్చును.

సం॥ జె. శ్రీనివాసరావు
అసిస్టెంట్ డైరెక్టర్ వైద్యశాఖా (స్టోర్స్).

నేడు మధ్యాహ్నం 12-30 నుండి విడుదల

ప్రపంచ ఖ్యాతిగాంచిన రాస్-ఎస్-రోల్ నృత్యములతో ప్రదర్శింపబడు అత్యుత్తమ చిత్రము.

సర్దార్ ఇక్‌బాల్ సింగ్ ఇంగ్లీషు బినాకా గీతమాలలో ప్రచారము!

ప్రభాత్ ఫిలిమ్స్

ఏక్ ఫూల్ - చార్ కాంటే

SUNIL DUTT • WAHEEDA REHMAN DAVID & JOHNNY WALKER

Parbat Films' EK PHOOL CHAR KANTE

Produced by HARDEEP & SHYAM • Directed by BHAPPI SONIE • Music SHANKAR-JAIKISHAN

తా॥ సునీల్ దత్, వహీదా రెహమాన్, ధుమల్; డేవిడ్, రషీద్ ఖాన్ & జానీవాకర్.

దర్శకత్వం: భప్పి సోని. సంగీతం: శంకర్ జైకిషన్.

లిబర్టి బషీర్‌బాగ్. ప్రకాష్ మంగళ్‌హాట్.

శుక్ర, శని, ఆది 4 ఆటలు: 12-30, 3-30, 6-30 మరియు 9-30. రెండు థియేటర్లలోను రామచారము శివరాత్రి సందర్భమున అర్ధరాత్రి 12-30 గం. ప్రత్యేక ఆటలు.

ఆటల సమయములలో ఉన్నత తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

తరువరి మార్పు: ప్యారడైజ్ - సికింద్రాబాద్.

(Nima) —శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

Edited Printed and Published by N Narotham Reddy M. A for the Golkonda Publication Ltd for the Golkonda Printing Press Hyderabad (A. P.)

గ్రామవార్తలు

నల్గొండ తాసిల్దారుపై టీచర్ల సంఘం ఫిర్యాదు

నల్గొండ, ఫిబ్రవరి 10

నల్గొండ తహసిల్దారు శ్రీ జి. వెంకటరెడ్డి "జనాభా లెక్కల సేకరణ" శిక్షణ తరగతులలో, అనేక చోట్లలో ఉపాధ్యాయుల యెదల అసభ్యముగా ప్రవర్తిస్తున్నారనిప్రభుత్వోపాధ్యాయ సంఘ కార్యదర్శి తెలుపుతున్నారు.

మునుగోడు గ్రామములో శిక్షణ యిచ్చుటకుగాను ఏర్పరిచినతరగతిలో తహసిల్దారు ఉపాధ్యాయులను, విద్యాశాఖను దూషించి ఇతరుల సమక్షంలో ఉపాధ్యాయుల అవమాన పరిచారట.

నల్లగొండ స్థానికములో జరిగిన శిక్షణ తరగతిలో శ్రీ చంద్రబాబు బి. టి. ఎస్. ఉపాధ్యాయులు నల్లగొండతో శోకృయము కలిగించుకొని తిట్టి, కొట్టుటకు సిద్ధ పడ్డారనీ అక్కడున్న ఇతరులు వారించారనీ తెలుపబడింది.

ఈవిషయమును ఉపాధ్యాయ సంఘము వెంటనే పైఅధికారులకు తెలియజేసినను యెట్టి చర్య తీసుకో లేదట.

వనిపాకలలో వడగండ్లవాన

వనిపాకల, ఫిబ్రవరి 10

నల్లగొండ తాలూకాలోని వనిపాకలలో ఫిబ్రవరి 6 న మధ్యాహ్నము 3 గంటలకు వడగండ్లవాన అరగంట సేపు కురిసినది. పొట్లతోనున్న వరి చేలు నష్టమైనవి. ఆముదం, చింతచెట్లు కూడా దెబ్బతిన్నాయి.

గచ్చకాయ నుండి ముంబె కాయ లావున వడగండ్లు పడినవి. (బ. వి.)

జిల్లా అధికారుల, అనధికారుల సమావేశం

కరీంనగర్, ఫిబ్ర 10

జిల్లా పరిషత్తు దానికి చెందిన 11 పంచాయతీ సమితుల అధ్యక్షుల సమావేశాలు యీనెల 6,7 తేదీలలో పరిషత్ కమిటీ హాలులో జరిగాయి.

రాష్ట్ర స్థానిక సంస్థల ప్రణాళికాభివృద్ధిశాఖల డిప్యూటీ కమిషనర్ హెచ్.ఎం. ఖురేషీ వీటిని యేర్పాటు చేశారు.

డిప్యూటీ కమిషనర్ ఖురేషీ సమావేశ ఉద్దేశ్యాలను వివరిస్తూ కార్యనిర్వహణలో ప్రజాస్వామిక వికేంద్రీకరణ విధానం అనుసరించబడగలదని అన్నారు. పంచాయతీ సమితులలో బహుకొద్ది మినహా మిగిలినవన్నీ తృప్తికరంగా పనిచేస్తున్నాయని సంతృప్తిని వెల్లడించారు.

ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ సమితుల అధ్యక్షులు, జిల్లా అధికారులు, బ్లాక్ అభివృద్ధిశాఖాధికారులు, వ్యవసాయ విస్తరణశాఖాధికారులు పాల్గొన్నారు. పరిషత్తులు, సమితులు వివిధ పథకాల నమలుపరచుటలో ఎదుర్కొంటున్న సమస్యలను, యిబ్బందులను పరిశీలించి చర్చలు జరిపారు.

గ్రామపంచాయతి అధ్యక్ష ఉపాధ్యక్షుల ఎన్నిక

మానుకోట, ఫిబ్రవరి10

కొర్విగ్రామపంచాయతికి మొన్న జరిగిన ఎన్నికలలో అధ్యక్షఉపాధ్యక్ష పదవులకు శ్రీ వద్దుల బుచ్చిరెడ్డి బెడద ఆగయ్య ఎన్నికైనారు. వీరితో శ్రీ బెడద చెన్నయ్య, శ్రీ కొనతం పుల్లయ్య ఎన్నికలలో పోటీచేసి ఓడిపోయారు. వీరిద్దరికి చెరి రెండు ఓట్లు వచ్చాయి. గెలిచిన వారికి చెరి 6ఓట్లు లభించాయి.

చేనేత సప్తాహం

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 10

అఖిలభారత 8 వ చేనేత సప్తాహ కార్యక్రమాలను యిక్కడజాయింట్ కలెక్టర్ సయ్యద్ శ్వాజా మహ్మద్ ప్రారంభించారు. తర్వాతజరిగినసభలో ఆయన ప్రసంగించారు. సహకార సంస్థల డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ ఎస్.వి. నారాయణరావు వందన సమర్పణ చేశారు. అధికారులు, అనధికారులు కార్యక్రమానికి హాజరయినారు.

సవరణ

నిన్న గోలకొండ పత్రికలో మొదటి పేజీయందు మరిపెడ ప్రాంతంలో వడగండ్లవాన అన్న శీర్షిక క్రింద పడ్డ వార్తలోని అంశాలకు మావిలేఖరి ద్వారా యీ క్రింది సవరణలు అందాయి. దానిని గమనించ కోరుచున్నాము. వార్తలో పొరపాటు దొర్లినందుకు విచారిస్తున్నాము.

వార్తలో వడగండ్ల వాన ఫలితముగా చనిపోయారన్న ముగ్గురికి గాయాలు మాత్రమే తగిలాయని, పడిపోయిన చెట్లలో నారింజ చెట్లు లేవని నారంజచెట్లకు కానిన పెద్ద పైజుకాయలే రాలిపోయాయని మానుకోటనుంచి మావిలేఖరి తెలిపారు.

గుజరాత్‌లోని ఆనంద్ పర్దాకైరా జిల్లా సహకార పాల యూనియన్ లిమిటెడ్ ఆధ్వాన తాత్కాలిక గ్రామ పాల ఉత్పత్తి దారుల సహకారసంఘం నిర్వహిస్తున్న ఒకపాల సేకరణ కేంద్రాన్ని యీచిత్రంలో చూడగలరు.

పెబ్బేరు పంచాయత్ కమిటీ ఎన్నికలు

వనపర్తి, ఫిబ్రవరి 10

పెబ్బేరు గ్రామ పంచాయతి ఎన్నికలు యీ మాసం 5 న నిర్వహింపబడినవి. పెబ్బేరు, దానికి సమీపానగల తోమాలపల్లి గ్రామాలకు కలిపి 8 గురు సభ్యులుగల పంచాయతి కమిటీ గత 7, 8 సంవత్సరాలనుండి పని చేయుచున్నది. ఫిబ్రవరి 5 న జరిగిన ఎన్నికలందు 8 స్థానాలకు 21 మంది పోటీచేశారు. పోటీచేసిన వారందరు దాదాపు కాంగ్రెస్ వాదులే. 21 మందిలో మాజీ సర్‌పంచ్‌తో సహా ముగ్గురి డిపాజిట్లు పోయాయి. శ్రీయుతులు వి. వెంకటరెడ్డి, వి. కృష్ణారెడ్డి. పి. రత్నారెడ్డి, కె. లక్ష్మారెడ్డి, నాగిరెడ్డి (తోమాలపల్లి), ఈడిగి పెద్దనరసయ్య, బక్కన (హరిజన పెబ్బేరు), గాలెన్న (హరిజన తోమాలపల్లి) తమతమ ప్రత్యర్థులను ఓడించి పంచాయత్‌నకు సభ్యులుగా ఎన్నికైనారు. ఎన్నికైన వారిలో తోమాలపల్లి అభ్యర్థులు తప్ప మిగతావారందరు ఒకే వర్గమునకు చెందినవారు. వీరి ప్రత్యర్థులు తమలో తాము ఐకమత్యము కోల్పోయి విగిపోయినారు. నిజానికి ఓడిపోయిన వారందరు ఐకమత్యము కలిగియున్న ప్రస్తుతము ఎన్నుకోబడినవారు ఒకరుకూడ ఎన్నికయ్యేవారు కారనుటలో అతిశయోక్తి లేదు. ఎన్నికలనంతరము అందరు తమతమ విభేదాలను మరచి గ్రామాభివృద్ధినే ధ్యేయముగా కలిగి యుండుట గమనించాల్సిన విషయము. (మా. వి.)

నేతాజీ జన్మదినోత్సవము

పామర్రు, ఫిబ్రవరి10

భారతీసమితి ఆధ్వర్యమున ఇటీవల శ్రీ దత్తాత్రేయ విద్యాలయంలో నేతాజి శ్రీ సుభాష్ చంద్రబోసు జన్మదినోత్సవముజరిగింది. శ్రీ కోగంటి దుర్గామల్లికార్జున రావుగారు సభకు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు టి. వీరాంజనేయులు, ఏ. రాజేశ్వర రావు, గచాంటి శరభయ్యగార్లు శ్రీ సుభాష్ చంద్రబోస్ ధైర్యసాహసములను దేశభక్తిని గొనియాడి ప్రసంగించారు.

గాంధివర్ధంతి

పామర్రు, ఫిబ్ర 9

భారతీసమితి అధ్వర్యమున శ్రీ దత్తాత్రేయ విద్యాలయంలో జనవరి 30వ తేదీన మహాత్మాగాంధి వర్ధంత్యుత్సవం జరిగింది. శ్రీ చాగంటి శరభయ్యగారు సభకు అధ్యక్షతవహించారు. శ్రీయుతులు కోగంటి దుర్గామల్లికార్జునరావు, ఏ. రాజేశ్వరరావు టి. వీరాంజనేయులుగార్లు మహాత్మా గాంధి యవతార పురుషులని కొనియాడి ప్రసంగించారు.

పంజాబీ సుబా కొరకు ఆత్మార్పణం గావిస్తాను

తారాసింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

"ప్రధాని శ్రీ నెహ్రూతో సంత్ ఫతేసింగ్ జరిపిన చర్చలు భగ్నమైన తాను ఆత్మార్పణము గావించెదనని" అకాలీదళ నాయకుడు శిరోమణి మాస్టర్ తారాసింగ్ తెలియజేశారు.

ఢిల్లీ అకాలీదళ్ వారేర్పాటుచేసిన బహిరంగసభలో ప్రసంగిస్తూ మాస్టర్ తారాసింగ్ సిక్కులందరూ పంజాబీ సుబానితప్పదీనికోరని తెలియజేశారు

తనపై పంజాబ్ కాంగ్రెసు నాయకులు చేసిన ఆరోపణలు, పాకిస్తాన్‌తో చేతులు కలుపుతున్నాడన్న నినాదాలు కేవలము నిరాధారమైనవనియు పంజాబులో శాంతి భద్రతలనునెలనికొల్పాల్సిందిగాకూడ సభ వారిని అర్థించారు తారాసింగ్.

టాగూర్ నాటకంలో సూర్యకుమారి అభినయం

న్యూయార్కులో ప్రదర్శనలకు ముందే టిక్కెట్ల పూర్తివిక్రయం

న్యూయార్క్, ఫిబ్ర 10

రవీంద్రనాథ టాగూర్ నాటకం "కింగ్ ఆఫ్ ది డార్క్ ఛేంబర్" ఈ నగరములో నిన్న ప్రదర్శింపబడింది. సూర్యకుమారి, హాస్కార్, కుల్‌దీప్ సింగ్, వాక్ పీటర్సు పాల్గొన్న ఈ నాటకాన్ని ఇండియన్ నేషనల్ థియేటర్‌కు చెందిన కృష్ణ షా డైరెక్టు చేశారు. న్యూయార్కులో ఆరు పర్యాయాలు "ప్రీ వ్యూ" ఇవ్వబడిన తర్వాత జాన్ హాస్ థియేటరులో ఫిబ్రవరి 9 వ తేదీని ఈ నాటకాన్ని ప్రదర్శించారు. వివిధ సంస్థలవారు ఎప్పుడో టిక్కెట్లు కొనుక్కొన్నారు. ఇక్కడి టాగూరు శత వార్షికోత్సవ సంఘ కార్యదర్శి భార్య శ్రీమతి పి. సి. ముఖర్జీ కొనియాడింది.

"అమెరికాలో అనేక కళాశాలల బృందాలవారు రవీంద్రుని నాటకాలను ప్రదర్శించారు. వ్యాపార దృష్టితో జరిగే ఈ తొలి ప్రదర్శన దిగ్విజయమై ఈ విధంగా మరికొన్ని టాగూరు నాటకాలు ప్రదర్శింపబడతవని మేము ఆశిస్తున్నా"మన్నది.

ఫిబ్రవరి 12 వ తేదీ జరుగబోయే నాటకానికి టిక్కెట్లను పూర్తిగా న్యూయార్కు టాగూరు సొసైటీ వారు కొన్నారని ఆనాటకం ప్రయోక్తలు వాన్ జాయిస్, హెరాల్డు లెవెంథాల్, పాట్రీసియా, న్యూహాల్ ప్రకటించారు. ఈ సొసైటీలో అమెరికన్ వ్యాపార వేత్తలు, విద్యావేత్తలు, టాగూర్ రచనలపట్ల ఆసక్తిగల వ్యక్తులు. వీరు కాక భారతీయ విద్యార్థులు, వ్యాపారస్థులు దౌత్య కార్యాలయాల వారుకూడా ఉన్నారు

సమితిలో శాశ్వత భారత రాయబారి శ్రీ ఎస్.భూ. భారత కాన్సల్ జనరల్ కార్యాలయ సిబ్బంది తొలి ప్రదర్శనానికి హాజరయ్యారు.

ఈ నాటక ప్రదర్శనలో ఒక దానికి ఫిలడెల్ఫియా టాగూర్ సొసైటీ వారు కూడా ఒక బృందముగా న్యూయార్కు రావాలనుకుంటున్నారని శ్రీమతి ముఖర్జీ చెప్పింది.

సమీపాన ఉన్న విద్యా సంస్థలలోని భారత విద్యార్థులతమకోసం, స్నేహితుల కోసం మూడు ప్రదర్శనాలకు సరిపడిన టిక్కెట్లు కొన్నారని కొలంబియా యూనివర్సిటీ విద్యార్థి, ఇక్కడి ఇండియన్ స్టూడెంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంటు నళినీ భట్ తెలియజేశారు.

లంచం పట్టిన రైల్వే ఉద్యోగి బర్తరఫ్

న్యూఢిల్లీ, ఫిబ్ర 10

పశ్చిమ మండల రైల్వేలో భీల్వారా రైలు స్టేషనులో పెర్మనంట్‌వే ఇనస్పెక్టరుపై ప్రభుత్వ శాఖద్వారా విచారణ జరిపి ఉద్యోగంలోంచి తొలగించారు.

నేరస్థుడు అధికారిక మయిన ఉపకారాలు చేయడానికి తనక్రింది ఉద్యోగుల వద్దనుంచి లంచం పుచ్చుకునేవాడనీ, రైల్వే కార్మికులచే కానిపనులు చేయించుకునేవాడనీ, ప్రభుత్వ ఆస్తులను కాజేశాడనీ ప్రభుత్వశాఖ జరిపిన విచారణవల్ల తేలినది. అతని తెలిసిన ఆదాయానికీ, అతనిఆస్తులకూ విపరీతవ్యత్యాసము ఉందనికూడ తేలింది.

ప్రత్యేక పోలీసు శాఖ తాలూకు జయపూర్ శాఖ జరిపిన దర్యాప్తు ఫలితముగా ప్రభుత్వ శాఖ ద్వారా విచారణ జరిగింది.

హరిజన, ఆదిమజాతి సంక్షేమసలహామండలుల పునర్నిర్మాణం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

భారత ప్రభుత్వం హరిజన, ఆదిమజాతి సంక్షేమ సలహామండలులను పునర్నిర్మించింది. షెడ్యూల్డు జాతులు, షెడ్యూల్డు కులాల సంక్షేమ, ఆదిమజాతి ప్రాంతాల అభివృద్ధికి సంబంధించిన వివిధ విషయాలపై యీమండలులు కేంద్రప్రభుత్వానికిసలహాలిస్తాయి.

హరిజన సంక్షేమ కేంద్రీ సలహామండలి కొత్త సభ్యులు వీరు:- శ్రీ ఎం. ఆర్. కృష్ణ, ఎం. పి; శ్రీ వి. రామస్వామి, ఎం పి; రాణి మంజులా దేవి, ఎం. పి; శ్రీ రామేశ్వర్ సాహు ఎం. పి; శ్రీ కిషోర్ రామ్, ఎం. పి; శ్రీ కర్పన్ దాస్‌పర్వాద్, ఎం. పి; శ్రీ ఎన్. ఆర్. మల్కానీ, ఎం. పి; శ్రీ వి. ఈశ్వరన్, ఎం పి; శ్రీ మతి ఎ. జి. మినిమర్, ఎం. పి; శ్రీ కె. బి. మాలవీయ, ఎం, పి; శ్రీ ఎం. ముత్తు కృష్ణన్, ఎం. పి. శ్రీ టి. నీలకంఠన్, మద్రాసు; శ్రీ పి. ఎన్. రాజ్‌భోజ్ ఎం. పి; శ్రీ జి. డి. తపసే, మహారాష్ట్ర, శ్రీ ఎస్. ఎన్. కజ్రోల్కర్, మహారాష్ట్ర; శ్రీ దొడ్డ తిమ్మయ్య, ఎం. పి; శ్రీ డి. జి. కర్కానిన్, మైసూరు; శ్రీ మోహన్ నాయక్, ఎం. పి; సర్దార్ రఘుబీర్ సింగ్ పంజాజారీ, ఎం. పి; శ్రీ జగన్నాథ్ ప్రసాద్ పహాడియా, ఎం పి; శ్రీ నరదేవ్ స్నాతక్, ఎం. పి; స్వామి రామానంద శాస్త్రి, ఎం.పి; శ్రీ కె.ఎల్. వాల్మీకి ఎం. పి; శ్రీ నారాయణ్ దిస్, ఎం. పి; శ్రీ సుందర్‌లాల్, ఎం. పి; శ్రీ శంకర్ శరణ్, ఉత్తర ప్రదేశ్; శ్రీ ఉపేంద్రనాథ్ వర్మన్, ఎం. పి; శ్రీమతి రేణు చక్రవర్తి; ఎం. పి; శ్రీ నావల్ ప్రభాకర్, ఎం. పి; శ్రీ నెక్ రామ్ నేగి, ఎం. పి; వీరి పదవీ కాలపరిమితి రెండేళ్ళు.

పునర్నిర్మితమైన ఆదిమజాతి సంక్షేమ కేంద్రీసలహామండలిసభ్యులు వీరు:- శ్రీ హెచ్.సి. హేండ, ఎం.పి; శ్రీ వి. రాఘవయ్య, ఆంధ్రప్రదేశ్, శ్రీ డి. భానుమతంగి ఎం.పి; డాక్టర్ వారియర్ ఎల్విన్, ఈశాన్యసరిహద్దు ఏజెన్సీ ఆదిమజాతి సంక్షేమ కేంద్రీ సలహామండలి సలహాదారు, స్వామి సుద్ధబోధానంద, అస్సాం, శ్రీఇగ్నాన్ బెక్ ఎం.పి; శ్రీమతిజహ్నారా జైపాల్ సింగు ఎం.పి; శ్రీ సి. ఎం. కేదారియ ఎం.పి; శ్రీఎ.ఎ.డి లూయిజ్ కేరళ, శ్రీఎన్.ఎం. వాడివాఎం.పి; శ్రీఅమర్ సింగ్‌దామర్ ఎం.పి; ప్రొఫేసర్ ఆర్.కె. యార్డే ఇండోర్, శ్రీసి.ఆర్. పట్టాభిరామన్ ఎం. పి; శ్రీఎన్.ఎస్. పటేల్ ఎం.పి; శ్రీ వి. ఎన్.హారే ఎం.ఎల్.ఎ; మహారాష్ట్ర, శ్రీమతి వై.దానప్ప మైసూరు, శ్రీటి. సంగన్న ఎం.పి; శ్రీ మహేశ్వర్ నాయక్ ఎం.పి; శ్రీమతి మాలతి చౌదరి, ఒరిస్సా శ్రీ మాణిక్యలాల్ వర్మ ఎం.పి; శ్రీఅతుల్యఘోష్ ఎం.పి; శ్రీధర్మదేవుశాస్త్రి, ఢిల్లీ శ్రీపదందేవి ఎం పి; శ్రీబంగ్షీ శాకూర్, ఎం.పి; షెడ్యూల్డు జాతులు, షెడ్యూల్డు కులాల సంక్షేమము, ఆదిమజాతి ప్రాంతాల అభివృద్ధికి సంబంధించిన వ్యవహారాలతో పార్లమెంటు సభ్యులకు ఇతర ప్రజాసేవకులకుసంబంధం కల్పించడానికి ఈసలహామండలులను ఏర్పాటుచేయడం జరిగింది.

కార్యాలయం మార్పు

హైద్రాబాద్, ఫిబ్రవరి 10

విశాఖపట్నంలో వున్న మైసూరు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన వెనుకబడ్డ తరగతులు, గిరిజనుల సంక్షేమశాఖ అసిస్టెంట్ కార్యాలయం హైద్రాబాద్ రెడ్ హిల్స్ దగ్గర నివసిస్తున్న ఆస్పత్రి ఎదురుగా ఎఫ్-9-378 యింట్లోకి మార్చబడింది.

వాణిజ్య వాసరాలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ బిర్లాట్ అండ్ కమిషన్ మర్చంట్ ఉస్మాన్‌గంజ్-హైద్రాబాదు ఫోన్ నం. 4412

హైద్రాబాద్ ఫిబ్రవరి10

(క్వింటల్ ధరలు)

నానకరాంలు	52-00 54 50
గర్కలు	47-00 50 00
పాలకర్కలు	52-00 55-00
24 నంబర్లు	62-00 66.00
బంగారుతీగలు	64.00 68-00
గుజ్జలు	54 00 55 50
గొల్లెయియ్యం	45-00 49-00
కుసుమలియ్యం	58-10 58-50
దొడ్డియియ్యం	51-00 53-00
వెంకర్లు కొ॥	54-00 58-00
పాంబర్లు	65-00 68-00
కొత్తపాంబర్లు	58-00 68-00
నూకలు	32-00 40-00
వరంగల్ సాం. పా॥	74-00 74-50
బన్సి గోధుమలు	48-00 55-00
కుస్మలు	53-00 57-00
కందులు పెద్దవి	86-00 88-00
కందులు చిన్నవి	82 00 84-50
మినుములు	50-00 54.00
పెసలు	45-00 47.00
తెల్లం కొ॥	32-00 38.00
పెసళ్ళు కొ॥	51-00 53-50
తొన్నలు	36-00 40-00
పచ్చ తొన్నలు	31-00 32-05
మిరపకాయలు	90.00 140-00
పసుపు	92 00 97-00
ఉల్లిగడ్డ కొ॥	13-00 16-00
చింతపండు కొ॥	53-00 75-00
నల్ల పులువలు	81-00 82-00
తెల్లనువ్వులు	125-00 142.00
సర్దలు	40.00 42 25
పెద్ద కందిపప్పు	54-00-55-00
చిన్న కందిపప్పు	48-00 50-00
పెసరపప్పు	55-00 67-00
పెసరపప్పు	66-00 68-00
మినుపపప్పు	69-00 71-00
ఆముదాలు	61-00 63-00
లంకపిండి	41-00 42-50
ఇలాతిచాన చి॥ 1కి	74-00 78-00
యెర్రనువ్వులు	115-00 120-00
యెర్ర బొల్బర్లు	49-00 52-00
అల్లం	45-00 55-00
యెల్లిగడ్డ	40-00 55-00
పల్కునూనె	190-00
ధనియాలు	85 00 93-00
పల్లికాయలు	64-000-006
శరభతిగోదుమలు	
లంకపప్పులు	39-00
యెర్రగోధుమలు	42-00 46-00

ఈరోజు అయిన ధరలు వ్రాయించినాము. గిట్టిన సరకులు తెప్పించుకొనవచ్చును. పంపవచ్చును.

సంతాప ప్రకటన

హైద్రాబాద్, ఫిబ్ర 10

శాసనమండలి సభ్యులు శ్రీ వి. పి. రాఘవాచార్యులు దిగువ ప్రతికా ప్రకటన గావించుచున్నారు:

"నిత్రుడు, సాహిత్య సేవకుడు, "ప్రజల మనిషి" వట్టికోట ఆళ్వారుస్వామి అకాల మరణం ఆంధ్ర దేశానికి తీరనిలోటు. నిశ్శబ్దంగా, నిరాడంబరంగా, నిస్వార్థంగా, ఆళ్వారుస్వామి చేసిన ప్రజాసేవ గణనీయమైనది. ఆయన దేశోద్ధారకునికివ్వాల్సిన ప్రతిరూపం, దేశోద్ధారక గ్రంథమాట పుస్తకాలు చేతబట్టుకొని గ్రంథమాలకు సభ్యులుగా చేరండని నెమ్మదిగా ఆయన అడిగితే కాదని నిరాకరించిన వారులేరు. 12 సంవత్సరాలుగా ఆప్త మిత్రునిగా, ఆయనతో మెలగిన నాకు ఆళ్వారుస్వామి స్ఫురద్రూపం, మాలనిలకడ, నిష్కలంక చిత్తం, కార్యదీక్ష కన్నులకు కట్టినట్లున్నవి. ఆయన స్థాపించిన దేశోద్ధారక గ్రంథమాలను కొనసాగించడం, ఆయన ప్రారంభించిన వానమామల వరదాచార్యుల వారి పోతన కావ్యముద్రణ పూర్తి గావించి ఆంధ్ర సాహితీలోకాని కంద జేయడం, అసంఖ్యాకులైన ఆయన మిత్రవర్గానికి కర్తవ్యమని మనవి చేస్తున్నాను. అదే ఆయనకు మన మర్పించగలిగిన శ్రద్ధాంజలి."

సెంట్రల్ రైల్వే

రిజైరింగ్ రూముల అడ్వాన్స్ రిజర్వేషన్

సెంట్రల్ రైల్వేలోని బొంబాయి వి. టి, జల్గాం, అకల్వూర్, కర్నూల్ టౌన్, మధుర, నాగోర్, పూనా, సాంచి, సికింద్రాబాద్, షోలాపూర్ స్టేషన్లలో అడ్వాన్స్ రిజర్వేషన్ నిమిత్తం రెండు పడకలు కేటాయించబడ్డాయి.

ఈ స్టేషన్లకు రాత్రి 8 నుండి తెల్లవారు జామున 4 గంటల లోపున చేరే రైళ్లలో ప్రయాణం చేస్తూ 320 కిలోమీటర్ల పైబడిన దూరానికి టికెట్లున్న ప్రయాణీకులకు మాత్రమే యీ అడ్వాన్స్ రిజర్వేషన్ సౌకర్యం ఉంటుంది. గడిని ఆక్రమించుకున్న విమ్మట 24 గంటల వరకు సాధారణంగా యీ రిజర్వేషన్ వర్తిస్తుంది.

(టికెట్లు అడ్వాన్స్‌గా కొనుక్కున్నట్లయితే) టికెట్ల నంబర్లు పేర్కొంటూ ఆయా స్టేషన్ మాస్టర్లకు ముందుగా వ్రాస్తేనే యీ అడ్వాన్స్ రిజర్వేషన్ వీలవుతుంది. కాను ప్రయాణంచేసే రైలు నంబరుకూడా వ్రాయాలి. రిజైరింగ్ రూం ఛార్జీలు మనియార్డరు ద్వారా పంపాలి

సెంట్రల్ రైల్వే టైం టేబుల్స్‌లో వివరాలు లభిస్తాయి.

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

కార్యదర్శి కార్యాలయం

10 ఫిబ్రవరి 1961

1961-62 సంవత్సరానికి హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బడ్జెట్ అంచనాలను గురించిన స్థాయీసంఘ సిఫార్సుల్ని పరిశీలించే నిమిత్తం హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశము దారుస్సలాంలోని కార్పొరేషన్ హాలులో ఫిబ్రవరి 15, 16, 17 తేదీల్లో జరుగుతుంది.

సెక్రటరీ
హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్.

టైర్ సిండికేట్ ఆఫ్ హైద్రాబాదు మరియు సికింద్రాబాదు

దిగువ నుదాహరించిన నెంబర్లు తమ రిజిస్ట్రేషన్ కార్డులలో వుండి యెడల ఇంతవరకు సిండికేట్ నుండి టైర్లు సప్లయి పొంది యున్నట్టి ట్రాన్స్‌పోర్టు ఆపరేటర్లు పబ్లిక్ గార్డెన్ రోడ్, హైద్రాబాదు నందుగల మా కార్యాలయం వారితో సంప్రదించవచ్చును, వాహనము యొక్క ఇన్స్యూరెన్సు పాలసీ దాఖలు పరచండి!

7.00-20 నెంబర్లు 306 నుండి 312
7.50-20 నెంబర్లు 476 నుండి 500
8.25-20 నెంబర్లు 455 నుండి 469
9.00-20 నెంబర్లు 20 నుండి 34

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరమునకు	...	రు 27/-
అర్ధ సంవత్సరమునకు	...	రు 14/-
మూడు నెలలకు	...	రు. 7/
ఒక పత్రిక వెల		7 నయా పైసలు.

మూడు నెలలకు తక్కువకాలము చందా తీసుకొనబడదు.

మేనేజరు,
గోలకొండ పత్రిక.